ninadamnews.com

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఆగస్టు 18 2026 | సంపుటి - 22 | సంచిక 321 | వెల - 7 | పేజీలు - 12 - 8

Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## తెలంగాణలో సర్ జాబితా విడుదల

అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల

ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల స్వీకరణ

- 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు స్వీకరణ
- 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తింపు
- సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు



▸▸వివరాలు 2లో..

# చెప్పులు, షూ విప్పాలని ఏమైనా రూల్ ఉందా..?

- జాతీయ పతాకానికి గౌరవం కావాలని రాస్తావా..?
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎమ్మార్వో
- 'నినాదం' రిపోర్టర్‌పై కేసు

**జాతీయ పతాకం గౌరవంపై ప్రశ్న లేవనెత్తిన వార్త ఇప్పుడు ఏకంగా కేసుకు దారితీసింది. పంద్రాగస్టు వేడుకల్లో, అదీ జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ సలహాదారు హోదాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యక్తి షూ ధరించే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంపై అక్కడున్న కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. అత్యంత గౌరవప్రదమైన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాటించాల్సిన మర్యాద ఇదేనా? అంటూ చర్చించుకున్నారు.**

**ప్రజల్లో వ్యక్తమైన ఈ అభిప్రాయాన్ని ప్రస్తావిస్తూ 'జాతీయ జెండాకు గౌరవం ఎక్కడ?' అంటూ 'నినాదం' పత్రికలో కథనం ప్రచురితమైంది. అయితే ఈ వార్త సమాజంలో ఆందోళన కలిగించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉందంటూ ఓ ఎమ్మార్వో పోలీసులకు ఫిర్యాదు చేయడం, పోలీసులు వార్త రాసిన రిపోర్టర్‌పై కేసు నమోదు చేయడం ఇప్పుడు మంచిర్యాల జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.**

హైదరాబాద్ క్రైమ్ బ్యూరో-నినాదం:

జాతీయ పతాకానికి గౌరవం ఇవ్వాలని ప్రశ్నిస్తే కేసా? వార్తలో అభ్యంతరకరమైన అంశాలుంటే వివరణ లేదా ఖండన ఇవ్వకుండా నేరుగా క్రిమినల్ కేసు నమోదు చేయడమే మార్గమా? అంటూ జర్నలిస్టు వర్గాలతో పాటు పలువురు ప్రశ్నిస్తున్నారు.

### కలెక్టరేట్‌లో ఏం జరిగింది?

**నస్పూర్‌లోని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆగస్టు 15న జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అయితే పతాకావిష్కరణ సమయంలో ఆయన షూ ధరించి ఉండటం అక్కడున్న కొందరి దృష్టిని ఆకర్షించింది. జాతీయ పతాకావిష్కరణ వంటి గౌరవప్రదమైన కార్యక్రమంలో పాటించాల్సిన మర్యాదలు, సంప్రదాయాల గురించి అక్కడే కొందరు చర్చించుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జాతీయ పతాకానికి ఇవ్వాల్సిన గౌరవం, అధికారిక కార్యక్రమాల్లో అనుసరించాల్సిన పద్ధతులపై ప్రశ్నలు వ్యక్తమయ్యాయి.**

'జెండాకు గౌరవం ఎక్కడ?' అంటూ వచ్చిన కథనం నేపథ్యంలో..

ఆగస్టు 16న 'నినాదం' పత్రికలో కథనం ప్రచురితమైంది. పతాకావిష్కరణ సందర్భంగా చోటు చేసుకున్న అంశాన్ని ప్రస్తావిస్తూ, జాతీయ పతాకానికి ఇవ్వాల్సిన గౌరవం, మర్యాదలపై ఈ కథనం పలు ప్రశ్నలు లేవనెత్తింది. ప్రజా కార్యక్రమాల్లో కనిపించే అంశాలను ప్రజల దృష్టికి తీసుకురావడం, అధికారంలో ఉన్నవారి చర్యలను ప్రశ్నించడం మీడియా బాధ్యతలో భాగమే. అదే సమయంలో ప్రచురితమైన కథనంలో వాస్తవపరమైన తప్పులు లేదా అభ్యంతరకరమైన అంశాలు ఉన్నాయని సంబంధిత వ్యక్తులు భావిస్తే పత్రికకు వివరణ ఇవ్వడం, ఖండన కోరడం లేదా అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను అనుసరించే హక్కు వారికి ఉంటుంది.

### షూ విప్పాలని చట్టం చెబుతోందా?

**ఇక్కడ మరో అంశంపైనా స్పష్టత అవసరం. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే సమయంలో తప్పనిసరిగా చెప్పులు లేదా షూ విప్పాలనే ప్రత్యేక నిబంధన Flag Code of Indiaలో లేదు. అందువల్ల కేవలం షూ ధరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడమే చట్ట ఉల్లంఘన అని చెప్పలేం. అయితే జాతీయ పతాకానికి సంబంధించిన కార్యక్రమాల్లో గౌరవం, మర్యాద, సంప్రదాయాలు ఎలా పాటించాలన్న అంశంపై ప్రజలకు అభిప్రాయాలు ఉండటం సహజం. ముఖ్యంగా ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే ప్రజాప్రతినిధులు, అధికారులు, ముఖ్యఅతిథుల వ్యవహారశైలిపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తడమూ సహజమే. అందువల్ల "షూ వేసుకొని పతాకాన్ని ఆవిష్కరించడం చట్టవిరుద్ధం" అన్నది ఇక్కడ అంశం కాదు. పతాకావిష్కరణ వంటి గౌరవప్రదమైన సందర్భంలో పాటించాల్సిన మర్యాదపై కొందరు వ్యక్తం చేసిన అభిప్రాయాలను వార్తగా ప్రచురించడం నేరమవుతుందా? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.**

### రిపోర్టర్‌పై ఫిర్యాదు.. కేసు నమోదు

'నినాదం'లో ప్రచురితమైన కథనంపై నస్పూర్ ఎమ్మార్వో సంతోష్ నస్పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆదివారం రాత్రి సుమారు 10 గంటలకు రాతపూర్వక ఫిర్యాదు అందినట్లు పోలీసు రికార్డుల్లో ఉన్నట్లు సమాచారం.

ఈ ఫిర్యాదు ఆధారంగా వార్త రాసిన 'నినాదం' రిపోర్టర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక్కడే ఇప్పుడు ప్రధాన చర్చ మొదలైంది. ఒక అధికారిక కార్యక్రమంలో జరిగిన అంశంపై ప్రజల్లో వ్యక్తమైన అభిప్రాయాలను ప్రస్తావిస్తూ జాతీయ పతాకానికి సంబంధించిన మర్యాదపై ప్రశ్నలు లేవనెత్తిన వార్తకు క్రిమినల్ కేసు నమోదు చేయడం సమంజసమేనా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### ప్రశ్నిస్తే కేసులా?

ప్రజాస్వామ్యంలో పత్రికలు, జర్నలిస్టులు ప్రజల తరఫున ప్రశ్నలు అడగడం సహజం. అధికారిక కార్యక్రమాల్లో చోటుచేసుకునే ఘటనలను ప్రజల దృష్టికి తీసుకురావడం, అధికారంలో ఉన్నవారి చర్యలను ప్రశ్నించడం మీడియా విధుల్లో భాగమని జర్నలిస్టు వర్గాలు పేర్కొంటున్నాయి.

అయితే ఒక వార్తపై అభ్యంతరం ఉన్నప్పుడు ఆ వార్తలో పేర్కొన్న విషయాలు వాస్తవమా? కాదా? ఉద్దేశపూర్వకంగా ఎవరినైనా అవమానించే అంశాలున్నాయా? చట్టపరంగా నేరంగా పరిగణించదగిన వ్యాఖ్యలున్నాయా? అనే అంశాలను సంబంధిత చట్టాల పరిధిలో పరిశీలించాల్సి ఉంటుంది.

కేవలం విమర్శించడం, ప్రశ్నించడం ఒకటైతే చట్టపరంగా నేరం చేయడం మరో అంశం. ఈ రెండింటి మధ్య ఉన్న గీతను పోలీసులు కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని న్యాయవర్గాలు పేర్కొంటున్నాయి.

జాతీయ పతాకావిష్కరణ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షూ ధరించి ఉండటంపై అక్కడున్న కొందరు వ్యక్తం చేసిన అభిప్రాయాలను ప్రస్తావిస్తూ, పతాకానికి ఇవ్వాల్సిన గౌరవం, మర్యాదపై ప్రశ్న లేవనెత్తడమే కథనంలోని ప్రధానాంశం. ఈ అంశానికి మతాలు, కులాల మధ్య శత్రుత్వం లేదా విద్వేషం సృష్టించాలనే ఉద్దేశం ఉందని నిర్ధారించడానికి ఆధారంగా చూపిన నిర్దిష్ట పదాలు, వాక్యాలు ఏమిటన్నది కీలకం.

### జాతీయ పతాకం గౌరవం అందరి బాధ్యతే

జాతీయ పతాకం దేశ గౌరవానికి, స్వాతంత్ర్యానికి, సార్వభౌమత్వానికి ప్రతీక. దాని గౌరవాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. ముఖ్యంగా అధికారిక వేడుకల్లో పాల్గొనే ప్రజాప్రతినిధులు, అధికారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అదే సమయంలో జాతీయ పతాకం గౌరవంపై ప్రశ్నించిన జర్నలిస్టు తన వృత్తి బాధ్యతలో భాగంగానే వార్త రాశారా? లేక ప్రచురిత కథనంలో చట్టపరంగా అభ్యంతరకరమైన అంశాలున్నాయా? అన్నది చట్టపరమైన ప్రక్రియలో తేలాల్సిన విషయం.

BNS సెక్షన్ 353 వర్తింపజేయాలంటే దానిలోని సంబంధిత ఉపసెక్షన్‌కు అవసరమైన చట్టపరమైన అంశాలు నెరవేరుతున్నాయా అన్నది పరిశీలించాల్సి ఉంటుంది. ఒక వార్తపై అభ్యంతరం వ్యక్తమవడం మాత్రమే కాకుండా, ఆ వార్తలోని నిర్దిష్ట అంశాలు సంబంధిత సెక్షన్ పరిధిలోకి వస్తాయా అన్నదే చట్టపరంగా కీలకం.

జాతీయ పతాకానికి సంబంధించిన ఒక అధికారిక కార్యక్రమంపై ప్రశ్నించిన కథనానికి మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టే అంశంతో సంబంధం ఏమిటి? వార్తలో అందుకు ఆధారమైన నిర్దిష్ట విషయం ఏది? అన్న ప్రశ్నలకు దర్యాప్తులో సమాధానం రావాల్సి ఉంది.

అయితే సెక్షన్ వర్తిస్తుందా లేదా అన్నదానిపై తుది నిర్ణయం దర్యాప్తు, తదనంతర న్యాయ ప్రక్రియలోనే తేలుతుంది. కానీ ఒక వార్తపై క్రిమినల్ సెక్షన్ నమోదు చేసినప్పుడు, ఆ సెక్షన్‌కు అవసరమైన అంశాలు ప్రచురితమైన కథనంలో ఎక్కడ ఉన్నాయో స్పష్టంగా చూపాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం న్యాయవర్గాల్లో వ్యక్తమవుతోంది.

**ఈ నేపథ్యంలో 'నినాదం'లో ప్రచురితమైన అసలు వార్త, పోలీసులకు అందిన ఫిర్యాదులోని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేయడానికి చూపిన చట్టపరమైన కారణాలు, వార్త రాసిన రిపోర్టర్ వాదన .. అన్నీ సమగ్రంగా పరిశీలించినప్పుడే పూర్తి వాస్తవాలు వెల్లడవుతాయి.**

### 353 సెక్షన్‌పై ప్రశ్నలే ప్రశ్నలు..

***ఈ కేసులో మరో కీలక అంశం BNS సెక్షన్ 353 నమోదు చేయడం. ప్రచురితమైన వార్త సమాజంలో తీవ్రతను పెంచేలా, వివిధ మతాలు, కులాలు లేదా వర్గాల మధ్య చర్చకు, విభేదాలకు దారితీసేలా ఉందన్న ఆరోపణలు ఉంటే ఈ సెక్షన్‌ను పెడతారు. అయితే అసలు 'నినాదం'లో ప్రచురితమైన వార్తలో ఏ మతాన్ని మరో మతానికి వ్యతిరేకంగా గానీ, ఏ కులాన్ని మరో కులానికి వ్యతిరేకంగా గానీ రెచ్చగొట్టేలా నిర్దిష్టంగా ఏముంది? అన్న ప్రశ్న ఇప్పుడు ముందుకొస్తోంది.***



జెండాకు గౌరవం ఎక్కడ..?



FIRST INFORMATION REPORT

### వార్త తప్పైతే వివరణ ఇవ్వొచ్చు.. కేసే మార్గమా?

**ఈ ఘటనతో ప్రజల్లో మరో చర్చ మొదలైంది. ఒక వార్తలో వాస్తవపరమైన తప్పు ఉంటే సంబంధిత అధికారి లేదా వ్యక్తి వివరణ ఇవ్వవచ్చు. ఖండన కోరవచ్చు. తమ వాదనను ప్రజల ముందుంచవచ్చు. అవసరమైతే చట్టం కల్పించిన ఇతర పరిహారాలను ఆశ్రయించవచ్చు. అయితే జాతీయ పతాకానికి సంబంధించిన గౌరవం, మర్యాదపై ప్రశ్న లేవనెత్తిన వార్తకు ప్రతిస్పందనగా రిపోర్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు కావడం సమాజానికి ఎలాంటి సందేశాన్ని ఇస్తుంది? అన్న ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది.**



**జాతీయ పతాకాన్ని గౌరవించాలనే విషయంలో ఎవరికీ రెండో అభిప్రాయం ఉండదు. కానీ ఆ గౌరవం ఎలా ఉండాలన్న అంశంపై ప్రశ్నించడం, ప్రజల్లో వ్యక్తమైన అభిప్రాయాలను వార్తగా ప్రచురించడం కూడా నేరమవుతుందా?**

**ఇప్పుడు మంచిర్యాల జిల్లాలో చర్చంతా ఈ ప్రశ్న చుట్టూనే తిరుగుతోంది.**

---

## కార్పోరేట్ స్థాయిలో ఆస్పత్రుల నిర్వహణ

- విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి
- విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది
- ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేశాం
- గత పాలకులు టిమ్స్‌లకు కొబ్బరికాయలు కొట్టి వదిలేశారు
- వచ్చే ఏడాదికల్లా ఉస్మానియా సహా అన్ని ఆస్పత్రులు ప్రారంభిస్తాం
- సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్టు17(నినాదం): తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు.

▸▸వివరాలు 2లో..



---



## ఆలోచన.. ఆచరణ కెసిఆర్‌ది

- ప్రచారం.. ఫలితం మాత్రం కాంగ్రెస్‌ది
- సనత్‌నగర్ టిమ్స్‌పై హరీష్‌రావు విమర్శలు

హైదరాబాద్,ఆగస్టు17(నినాదం): ఆలోచన, ఆచరణ కేసీఆర్‌ది అయితే.. ప్రచారం కాంగ్రెస్‌ది అన్నట్లుగా ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చినట్టే.. కేసీఆర్ ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవాల పేరుతో కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవంపై ఆయన డేట్లు, డెడ్‌లైన్లు మార్చుకుంటూ పోయి, చివరకు ముఖ్యమంత్రి చేతుల మీదు గా ప్రారంభిస్తున్న దవాఖానలో కూడా పూర్తిస్థాయి వైద్య సేవలు అం దుబాటులోకి తీసుకురాకపోవడం శోచనీయమన్నారు. వెయ్యి కోట్ల రూపాయలతో నిర్మించిన హాస్పిటల్ ను కేవలం ఓపీ సేవలకే పరిమితం చేయడం సిగ్గుచేటన్నారు.

▸▸తరువాయి 2లో..

22ఎ భూములపై

## ఆందోళన వద్దు

- అధికారుల తప్పిదం వల్లనే ఇలా జరిగింది
- అందుకు ప్రజలను క్షమాపణలు కోరుతున్నాం
- నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం
- టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి
- ప్రజలను ఆఫీసులకు తిప్పే అధికారులపై చర్యలు తీసుకుంటాం
- మీడియా సమావేశంలో రెవెన్యూమంత్రి పొంగులేటి వివరణ

▸▸వివరాలు 2లో..




# 22ఏ భూములపై ఆందోళన వద్దు

హైదరాబాద్ :
పైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో వి డియాతో పొంగులేటి మాట్లాడుతూ..అధికారుల పొరపాటు వల్ల ఇలా జరిగిందన్నారు. 22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు య ఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందన్నారు. అధికారుల తరపున క్షమాపణలు కోరుతున్నానని మంత్రి అన్నారు. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 180059 94788కు సంప్రదించాలన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దని పొంగులేటి అన్నారు. 22ఏ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. దీన్ని బూచిగా చూపి ప్రజలను ఆఫీస్‌ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005`994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్‌లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. పైవేటు భూమిని 22`ఎ కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22`ఎ జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. పైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సవి క్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం'.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలని మంత్రి వివరించారు. న్యాయబద్ధమైన వి ఆస్తులకు తొందరగా క్లియరెన్స్ లభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు. కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తించాం. కోర్టు ఆదేశాలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయకపోవడం వల్లే సమస్య ఏర్పడింది. అధికారుల తప్పిదాలను సవరణ చేస్తున్నాం. నిజమైన కేసులు త్వరలోనే పరిష్కారం అవుతాయని అన్నారు.




# జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ

**2 లక్షల మందికి ఉపాధి కల్పనే లక్ష్యం :మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

హైదరాబాద్ : జహీరాబాద్ ఇండస్ట్రి యల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నీ 2028 మార్చి వరకు పూర్తి చేస్తామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఈ పారిశ్రామిక వాడకు రూ.15 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు. సోమవారం నాడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయ ష్ గోయెల్ లు న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లి మెంటేషన్ ట్రస్ట్ వీడియో కాన్ఫరెన్సులో శ్రీధర్ బాబు సచివాలయం నుంచి వర్చువల్ గా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పరిశ్రమల మంత్రులు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. జహీరాబాద్ స్మార్ట్ సిటీలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం ఉండగా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు అందజేస్తోంది. ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ కు అభివృద్ధి ప్రణాళికను అందజేసినట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్ మెంట్, కన్ స్ట్రక్షన్ (ఇపిసి) పద్ధతిలో జరగుతున్న పనులు ముందుగా నిర్ణయించిన సమయానికి పూర్తవుతాయిని శ్రీధర్ బాబు వెల్లడించారు. నీటి సరఫరా పనుల టెండర్ల ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. విద్యుత్తు సరఫరా పనులను కూడా గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు. భవ్య పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణాకు కేటాయించాలని మంత్రి పీయ ష్ గోయెల్ ను కోరారు. వీడియో కాన్ఫరెన్సులో టిజిఐఐసి ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, పరిశ్రమల కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సర్ జాబితా విడుదల

**హైదరాబాద్,ఆగస్టు17(నినాదం):**

తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. సర్ ప్రక్రియలో మొదటి భాగం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు అందినట్లు తెలిపారు. 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తించారు. ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నోటీసు లు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించు కోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు. ఏ కారణంతో నోటీసు జారీ చేశామో స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. పరిశీలన ప్రక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగా అధికారులు పాల్గొంటారని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ఎవరి ఓట్లు అయినా లేకపోతే ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

# యువతిని హత్య చేసిన ప్రియుడు

**గర్భం దాల్చడంతో తప్పించుకునే యత్నం**

**దుండగుడి కోసం పోలీసులు గాలింపు**

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతి దారుణ హత్యకు గురైంది. ప్రియురాలిని ప్రియుడు హత్య చేసినట్లు తెలుస్తోంది. ప్రియురాలిపై అనుమానమే ఈ హత్యకు కారణమని బాలాపూర్ పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందగానే ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని, క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ కేసు విచారణను పోలీసులు వేగవంతం చేశారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. మృతురాలిని బిహార్‌కు చెందిన యువతిగా గుర్తించారు. స్థానికంగా ఓ ఫంక్షన్ హాల్లో మృతురాలు పనిచేస్తోంది. మృతురాలికి ప్రేమ పేరుతో బాలాపూర్‌కు చెందిన అహ్మద్ దగ్గరయ్యాడు. ఇటీవల యువతి గర్భం దాల్చింది. ఈ విషయాన్ని అహ్మద్‌కు మృతురాలు చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం. ఆమె గర్భం దాల్చడంతో తనను పెళ్లి చేసుకోవాలని అతడిని బలవంతం చేసింది. దీంతో ప్రియురాలిని అడ్డు తొలగించుకోవడానికి ప్రియుడు ప్లాన్ చేశాడు. తల్లిదండ్రులతో కలిసి యువతిని అహ్మద్ హత్య చేసినట్లు సమాచారం. నిన్న (ఆదివారం) రాత్రి మృతదేహాన్ని గోనె సంచిలో తరలిస్తుండగా స్థానికులు అనుమానించారు. వెంటనే పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. స్థానికుల సమాచారంతో రెడ్ హ్యాండెడ్‌గా అహ్మద్‌ను పోలీసులు పట్టుకున్నారు. అహ్మద్‌తో పాటు అతని తల్లిదండ్రులను కూడా అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ప్రస్తుతం ఉస్మానియా మార్చురీలో యువతి మృతదేహాన్ని ఉంచారు.

# 16 ఏళ్ల వయసులో లక్ష్మణన్ సిఏ పూర్తి

**భారతీయ టీనేజర్ గిన్నిస్ రికార్డు**

న్యూఢిల్లీ : పదహారేళ్ల వయసులో టీనేజర్లు తాము ఏ రంగాన్ని ఎంచుకోవాలో తెలియక మల్లగుల్లాలు పడుతుంటారు. కానీ ఓ భారతీయ టీనేజర్ మాత్రం తనకు నచ్చిన రంగాన్ని ఎంచుకోవడమే కాకుండా అందులో గిన్నిస్ రికార్డు కూడా సృష్టించాడు. ప్రస్తుతం దుబాయ్‌లో ఉంటున్న లక్ష్మణన్ మేయప్పన్ అత్యంత పిన్నవయస్కుడైన సీఏగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తాజాగా చోటు సంపాదించాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో అతడికీ అరుదైన గుర్తింపు లభించింది. ప్రస్తుతం మేయప్పన్ సెంచరీ నాన్షియల్ అనే సంస్థలో సీనియర్ నాన్షియల్ రీసెర్చ్ ఎనలిస్టుగా ఉన్నాడు. అతడి అసాధారణ ప్రజ్ఞ గురించి కంపెనీ స్వయంగా ప్రకటించింది. కొవిడ్ సమయంలో అకౌంటింగ్‌పై మేయప్పన్‌కు మక్కువ ఏర్పడింది. స్వయంగా సీఏ అయిన అతడి తల్లి అకౌంటింగ్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలను తనయుడికి పరిచయం చేయడంతో ఆసక్తి ఏర్పడింది. దీంతో, తాను ఏసీసీఏ పరీక్షలు పాసై సీఏ కావాలని నిర్ణయించుకున్నాడు. 10వ తరగతి పరీక్షల తరువాత ఏడాది పాటు కష్టపడి 2021లో ఏసీసీఏ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాడు. కేవలం 16 ఏళ్ల 141 రోజులు చిరు ప్రాయంలోనే చా `ర్టం డ్ అకౌంటెంట్‌గా మారాడు. తనకు గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కడంపై మేయప్పన్ హర్షం వ్యక్తం చేశాడు. 'ఇది నాకెంతో విలువైనది. చదువు అనేది నేనెప్పుడు ఒక రేసులా భావించలేదు. నేర్చుకుంటే ఫలితాలు అర్థవంతంగా ఉంటాయి' అని అన్నాడు.

# ఆలోచన..ఆచరణ కెసిఆర్‌ది

సీఎం రేవంత్ రెడ్డి పేరు మార్చినంత సులు వుగా హాస్పిటల్ కట్టిన చరిత్ర మార్చలేవన్నారు. హైదరాబాద్‌కు మూడు వైపులా మూడు టిమ్స్ హాస్పిటల్స్ (అల్వాల్, సనత్‌నగర్, ఎల్బీనగర్) ఏర్పాటు చేసి, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలన్నది కేసీఆర్ ఆలోచన. కరోనా తర్వాత భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వందేళ్ల ముందు చూపుతో కేసీఆర్ లకు రూపకల్పన చేశారన్నారు. 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు మూడు ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ దవాకానలకు శంకుస్థాపన చేసి చరిత్ర సృష్టించారు. ప్రణాళిక కేసీఆర్‌ది.. శంకుస్థాపన కేసీఆర్‌ది.. నిధులు విడుదల చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఒక్కో ఆసుపత్రి వెయ్యి పడకల సామర్థ్యంతో తెలం గాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పేరుతో నిర్మించే మూడింటి నిర్మాణానికి రూ.2,679 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. బీఆరఎస్ హయాంలో శరవేగంగా సాగిన పనులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నత్తనడకన సాగాయి. సకాలంలో పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. మూడున్నరేళ్ల సుదీర్ఘ కాలంలో పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించకుండా, కేవలం ప్రచారం కోసం నేడు సనత్‌నగర్‌ను ప్రారంభిస్తున్నారు. కనీసం హాస్పిటల్‌కు నీటి సరఫరా కూడా కల్పించలేదు అంటే పేదల వైద్యం పట్ల వీరికి ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థం అవుతుంది. కేసీఆర్ పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఆలోచిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల నుంచి ఫీజులు వసూలు చేయాలని నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కండ్లు తెరవండి. కేసీఆర్ ఎంతో ముందుచూపుతో మొదలు పెట్టిన టిమ్స్, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని బీఆరఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కార్పోరేట్ స్థాయిలో ఆస్పత్రుల నిర్వహణ

పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం అని సీఎం అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిమ్స్ ను ప్రారంభించుకున్నాం సీఎంఆరఎఫ్ కోసం రూ. 2526 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ. 5226 కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేశాం. రెండేళ్లలో రూ.21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేశాం. ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరితే,. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నించలేదు. టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ ఆసుపత్రికి కేవలం టెంకాయకొట్టి వదిలేశారు మేం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం వివరించారు. ఇవన్నీ పూర్తయితే 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి.2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేస్తాం. ఒక్కో ఆసుపత్రికి ఒక్కో డైరెక్టర్ ను నియమించి పర్యవేక్షిస్తాం కార్పొరేట్ తరహాలో ఆసుపత్రుల నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లు ఉండేదుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తాం.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా సమయాన్ని కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రోత్సహకాలను అందిచేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నానని అన్నారు. మేం టిమ్స్ ను ప్రారంభిస్తామని చెప్పగానే కొందరు పగటి వేషగాళ్లలా వచ్చి తిరిగి పోతున్నారు.కేటీఆర్ వచ్చి ఇది తామే కట్టామని చెప్పి వెళ్లారు. వెనక ఉన్న మెంటల్ హాస్పిటల్ కు వెళ్లి పేషంట్లకు టిమ్స్ లు కట్టింది నేనే నన్ను గుర్తుపట్టలేదా అని కేటీఆర్ అడిగాడట.అక్కడ ఉన్న రోగి ఊకో బిడ్డా నేను కూడా మొదట్లో అలాగే మాట్లాడేవాడిని.. రాను రాను వాడే తగ్గిపోతది అని చెప్పాడట.. వి రు



కడితే పదేళ్లలో ప్రారంభించడానికి సమయం దొరకలేదా? వి కుటుంబమే అధికారంలో వున్నపుడు ఎందుకు రిబ్బన్ కట్ చేయలేదు. వి రు ఎర్రవెల్లి, జన్వాడ, మొయినాబాద్, శంకర్ పల్లి ఫామ్ హౌసులు నిర్మించుకునేందుకు ఒక్క క్షణం కూడా ఆలస్యం కానివ్వలేదు. కానీ పేదలకు వైద్యం అందించే ఆసుపత్రులు పూర్తి చేయాలని ఆలోచన రాలేదా..ఇకనైనా ఆత్మ పరిశీలన చేసుకోండి..నియోజకవర్గానికో పది, 20 కోట్లు ఖర్చు చేసి సేవ చేస్తే వి పాపాలు కొంతైనా తగ్గుతాయని అన్నారు. కెసీఆర్, కేటీఆర్ 2034 వరకు మారకూడదని, ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా.వాళ్లు అబద్దాలు చెప్పడం మానసంత కాలం నేను ఇలాగే నిజాలు చెబుతూనే ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ,షాదీముబారక్ కొనసాగుతుంది

**గత ప్రభుత్వం పక్కాగా అమలు చేయలేదు**

**అందుకే కోర్టుల్లో కేసులు వచ్చాయి**

**దీనిపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేస్తున్నాం**

**ధర్నాలు చేసే వారు పథకలంఓ తప్పిదాలపై మాట్లాడాలి**

**మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి**



హైదరాబాద్,ఆగస్టు17(నినాదం):
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కళ్యాణ లక్ష్మి పథకంపై వివరించారు. కళ్యాణ్ లక్ష్మీ పథకం పై ఇప్పటివరకు జారీ చేసిన 8 జీవోలను ఒక పిటిషన్ హైకోర్టులో వేసిందన్నారు. అందులో భాగంగా ఈ పథకాన్ని ఆపాలని హైకోర్టు మధ్యంతర ఆదేశాలకు ఇవ్వడం జరిగింది. దీనిపై డివిజనల్ బెంచ్ కు అప్పీల్ కై వెళుతున్నాము. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం అని మంత్రి తెలిపారు. ఈ పథంలోని లొసుగులు ఏదైనా ఉంటే అది గత ప్రభుత్వం 2014లో చేసిన పొరపాటు వల్ల తలెత్తినది. అప్పుడు సరైన రీతులో ఉత్తర్వులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. తమ ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ఇలా అయిందన్నారు. కౌంటర్ ఫైల్ చేయడానికి అధికారుల లోపమా లేదా ప్రభుత్వంలో న్యాయపరమైన అంశాలు చూసే వారి లోపమా అని విచారణ చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లు పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలని అన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహ సమయంలో కుటుంబంపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ పథకాలను గత ప్రభుత్వం ప్రారంభించింది. రాజకీయాలకు అతీతంగా పేదల ప్రయోజనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. పేదలకు నష్టం కలగకుండా న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ప్రభుత్వం వినియోగిస్తుంది. రాజకీయ పిటిషన్లు పై ఈ పథకం ఎందుకు కొనసాగిస్తున్నారు అని స్టే ఇచ్చింది.. పథకాన్ని ఎత్తివేయలేదు..ఇది గత ప్రభుత్వ పథకం దీనిని ఎత్తివేయాలని మేము ఆలోచన చేయలేదు. గతంలో నిధులు కేటాయింపులకు సంబంధించిన ఇబ్బంది ఉన్న మేము వచ్చిన తర్వాత గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేసాం. వాళ్లు చేసిన అప్పులు.. దానిని తొలగించడానికి నిధుల సకాలంలో విడుదల చేయడానికి వ్యవస్థ ఏర్పాటు చేయలేదు.. పేద ల పిల్లల వివాహాలకు సామాజికంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం బాసటగా ఉండాలని ప్రభుత్వం భావిస్తుంది. 12 తారీకు స్టే విధించింది.. వచ్చే నెల 9 వరకు అవకాశం ఉన్నప్పటికీ అప్పటి వరకు వెయిట్ చేయకుండా కోర్టులో స్టే తొలగించడానికి ముందుకు పోయాం.. రోడ్ల మీద నిరసనలు చేస్తున్న నాయకులకు చెప్తున్న మీరు చేసిన జీవోల వల్లే పథకానికి ఈ పరిస్థితి వచ్చింది. అయినా మేము కొనసాగిస్తున్నాం అన్నారు. బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, పీసీసీ,మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ,బలహీన వర్గాల నాయకులు ,కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మొన్ననే ట్యాంక్ బండ్ పక్కన సామాజిక ఉద్యమ నాయకుడు మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహావిష్కరణ చేసుకున్నామని మంత్రి వివరించారు.

# ఎన్‌టిఏ తప్పులకు విద్యార్థుల మూల్యం

**సోషియాలజీ, ఇంగ్లీష్ పరీక్షల రద్దు దారుణం**

**మండిపడ్డ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ**

న్యూఢిల్లీ : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూజీసీ`నెట్ పరీక్షలో సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ పరీక్షలను రద్దు చేసి సెప్టెంబర్‌లో మళ్లీ నిర్వహించాలని ఎన్‌టీఏ నిర్ణయించడంపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ఎన్‌టీఏ తప్పులకు వేలాది మంది విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. 'మోదీజీ.. మీ ఎన్‌టీఏ ఏం చేసిందో చూడండి. జూన్ 22 నుంచి 30 వరకు సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ యూజీసీ`నెట్ పరీక్షలు జరిగాయి. దాదాపు రెండు నెలల తర్వాత ప్రశ్నపత్రాల్లో లోపాలు, గత ప్రశ్నల పునరావృతం కారణంగా ఈ మూడు పరీక్షలను ఎన్‌టీఏ రద్దు చేసింది. ఎన్‌టీఏ నిర్ణయం వల్ల ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన వేలాది మంది అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవడం, ఫీజులు చెల్లించడం, దూర ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలకు ప్రయాణించాల్సి వస్తోంది. తప్పు చేసింది ఎన్‌టీఏ.. కానీ, శిక్ష అనుభవించేది మాత్రం విద్యార్థులా?' అని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షా వ్యవస్థ విద్యార్థులను దోపిడీ చేసే వ్యవస్థగా మారిందని రాహుల్ ఆరోపించారు. దేశంలో సరైన పరీక్షా వ్యవస్థ లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్‌లలో ఇదే విషయాన్ని ప్రస్తావించానన్నారు. 'ఇది విద్యా వ్యవస్థ కాదు.. డబ్బు, కాలం, మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని తీసుకుని చివరికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వ్యవస్థగా మారింది' అని రాహుల్ విమర్శలు గుప్పించారు. యూజీసీ`నెట్ ప్రశ్నపత్రాలు పరీక్షకు ముందే లీకయ్యాయా? అని రాహుల్ గాంధీ సందేహం వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు ఎన్‌టీఏ ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారాయన. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మొదటి అడుగు మాత్రమేనన్న రాహుల్ గాంధీ.. ఎన్‌టీఏ అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'సెప్టెంబర్‌లో మళ్లీ పరీక్ష రాయనున్న ప్రతి విద్యార్థికి చెబుతున్నా.. మీరు సమస్య కాదు. పరీక్షను నిర్వహించలేని వ్యవస్థను ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్మించింది. ఆ వ్యవస్థ చేసిన తప్పులకు ఇప్పుడు విద్యార్థులనే బాధ్యులుగా చేస్తోంది. మీ విలువైన సంవత్సరాలు వృథా అవుతున్నాయి. దీనిపై మోదీ సమాధానం చెప్పే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటాం' అని రాహుల్ గాంధీ అన్నారు.

# డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా

**ప్రజల్లో గందరగోళం రేపిన 22ఎ జాబితా**

**సీలింగ్ చట్టం ఎత్తేశాక మళ్లీ ఎందుకొచ్చింది**

**సిఎం రేవంత్ ఇల్లు జాబితాలో వచ్చాకనే చురుకు**

**పాలనపై పట్టు లేదనడానికి ఇదే పెద్ద నిదర్శనం**

**మీడియా సమావేశంలో ప్రభుత్వ తీరుపై హరీష్ ఆగ్రహం**

**హైదరాబాద్ :**

రాష్ట్రంలో 22ఎ సెక్షన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా భూములను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను



తీవ్ర గందరగోళానికి, అయోమయానికి గురిచేస్తోందని.. బిఆరఎస్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఎవరి భూమి 22ఎలో ఉందో, ఎవరిది లేదో తెలియక రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన వి డియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 1999లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ చట్టాన్ని పూర్తిగా ఎత్తేశారు. కానీ ఆనాడు సీలింగ్ పరిధి నుంచి బయటపడి, క్లియర్ అయిన భూములను కూడా ఈ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ తీసుకొచ్చి సీలింగ్ యాక్ట్ కింద 22ఎలో పెట్టడం ఏ రకమైన న్యాయం..ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన, పాలనపై పట్టు లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఏకంగా ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు లాంటి ప్రభుత్వ భూములను కూడా 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారంటే ఈ అధికారుల పనితీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది ప్రాపర్టీలను రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ లిస్ట్‌లో చేర్చారు. శ్రీనగర్ కాలనీ సర్వే నంబర్ 8, 9లలో గత 20 ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని ప్రశాంతంగా నివసిస్తున్న ప్రజల ప్రాపర్టీలను కూడా ఇప్పుడు 22ఎలో పెట్టడం దుర్మార్గం. 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న అపార్ట్‌మెంట్ ఎ `లాట్లను కూడా నిషేధిత జాబితాలో పెడితే ఆ ప్రజలు ఇప్పుడు ఎక్కడికి పోవాలని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ ప్రాపర్టీ 22ంలో ఉందన్న విషయం చాలామంది సామాన్యులకు తెలియడం లేదు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చలాన్లు కట్టి, డబ్బులు చెల్లించిన తర్వాత.. చివర్లో వి భూమి 22ఎ లో ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ ఆపేస్తున్నారు. పైగా రిజిస్ట్రేషన్ కోసం కట్టిన చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల సొమ్మును నిలువునా దోచుకుంటోందని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఔక్షఅ వచ్చిన భూములకు బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. ఇప్పుడు అవే భూములను తీసుకొచ్చి 22ఎ లో పెట్టడంతో అటు ప్రజలు, ఇటు బ్యాంకులు ఇద్దరూ ఆగం అవుతున్నారు. బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ లాంటి ప్రాంతాలను సైతం ప్రొహిబిషన్ లో పెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు హరీశ్ రావు. 22ఎ అనేది ఈ ప్రభుత్వానికి ప్రజలను అడ్డగోలుగా దోచుకునే ఒక ఆయుధంగా మారిందన్నారు. రెవెన్యూ శాఖలో ఏ పని కావాలన్నా, 22ం నుంచి భూమిని బయటకు తీయాలన్నా 30 శాతం కవి షన్ ఇవ్వాలనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. 30 శాతం కవి షన్ లేనిదే రెవెన్యూ శాఖలో ఒక్క ల్ కూడా కదలడం లేదు. చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఎ ప్రొహిబిషన్ లిస్ట్‌లో ఉందంటే ఆశ్చర్యం కలుగుతోంది. తన సొంత ఇంటికి సెగ తగిలే సరికి ప్రభుత్వంలో హడావిడి మొదలైందన్నారు హరీశ్ రావు. వి కు చురుకు తగిలితేనే కానీ సామాన్యుల బాధలు పట్టవా.. ? స్వయంగా ముఖ్యమంత్రి పరిస్థితే ఇలా ఉంటే, ఇక రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? వాళ్ల గోడు ఎవరు వినాలి. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది ఈ ప్రభుత్వ తీరని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ముందు అడ్డగోలుగా భూములను 22ఎలో వేయడం, ఆ తర్వాత దాన్ని సరిచేయడానికి జీవోలు తెస్తాం, రివ్యూలు చేస్తాం అని డ్రామాలు ఆడటం ఎందుకు.. తప్పు జరిగినప్పుడు తక్షణమే ఆ భూములను 22ం నుంచి తొలగించాలి కానీ.. ఈ రివ్యూల పేరుతో కాలయాపన చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి..? కవి షన్ల కోసమేనా..? అసలు ఈ ప్రాపర్టీలను అందులో ఎవరు పెట్టారు? కవి షన్లు తీసుకుని ఎవరు తొలగిస్తున్నారు..? దీనిపై తక్షణమే విచారణ జరగాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 7, 2023 నుంచి భూములను ప్రొహిబిషన్ లిస్ట్ లో పెట్టిన వివరాలు ప్రభుత్వం వెంటనే వైట్ పేపర్ విడుదల చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలి. అప్పటిలోగా ఈ ఆస్తులన్నింటినీ దాని పరిధి నుంచి మినహాయించాలన్నారు .

## ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించాలి..

**ప్రజావాణికి 41 ఫిర్యాదులు... కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



**గద్వాల బ్యూరో ఆగస్టు 17 (నినాదం ):** ప్రజావాణి ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో అదనపు కలెక్టరు మధుమోహన్ తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ ఆర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి మొత్తం 41 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు వివిధ శాఖలకు సంబంధించి సీఎం ప్రజావాణికి మొత్తం ఇప్పటి వరకు జిల్లా నుంచి 244 దరఖాస్తులను ఇవ్వగా ఇంకా 57 ఆర్జీలను పరిష్కరించాల్సి ఉందన్నారు. మండల స్థాయిలోనూ ప్రజావాణి కార్యక్రమంను నిర్వహిస్తున్నందున సంబంధిత శాఖల మండల స్థాయి అధికారులందరూ తప్పకుండా హాజరై తమ శాఖల పరిధిలో వచ్చిన ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో జరుకావాలని, అలసత్వం చూపే వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దు..

## వేగంగా పరిష్కరించాలి

**అధికారులకు ఎమ్మెల్యే సాంబశివరావు ఆదేశం**

**చుంచుపల్లి ప్రజావాణిలో 22 ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే**





**చుంచుపల్లి, ఆగస్టు 17(నినాదం)** ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోనవేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. సోమవారం చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో సుభాషిణితో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అధికారులు వారధిగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై, ప్రజలు అందజేసే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అన్నారు. వచ్చిన వినతులను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో గృహజ్యోతి, ఆసరా పింఛన్లు, ఒంటరి మహిళల పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, డ్రైనేజీ కాలువలు తదితర సమస్యలపై మొత్తం 22 ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో సుభాషిణి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

## పథకాలను వెంటనే పునరుద్ధరించాలి

**ధర్నా చౌక్ లో బీఆర్ఎస్ నిరసన**




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం) :** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు ఆధ్వర్యంలో నిజామాబాద్ ధర్నా చౌక్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు సిర్ప రాజు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు ప్రతీకగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందనిలి ఆరోపించారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలను రద్దు చేసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం ఎంతటి ఆర్థిక భారంగా మారుతుందో గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 అక్టోబర్ 2న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రారంభంలో రూ. 51 వేలుగా ఉన్న ఆర్థిక సహాయాన్ని దశలవారీగా రూ. 75,116కు, అనంతరం రూ. 1,00,116కు పెంచి పేద కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ. 13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయంలి అందించారని, కరోనా వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలో కూడా కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ పేద కుటుంబాలకు భరోసా కల్పించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయ కక్ష సాధింపులను పక్కన పెట్టి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిస్థాయిలో కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, మాజీ నూడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్, నవీద్ ఇక్బాల్, అబ్దుల్ మతీన్, జగత్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల ఏర్పాటు వెంటనే రద్దు చేయాలి

**ఎంపీడీఓ తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన సర్పంచ్**




**కల్వకుర్తి ఆగస్టు 17 (నినాదం)** మార్చాల గ్రామ శివారులోని సర్వే నంబర్ 316, పలగుట్ట ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయడాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గ్రామ ప్రజలు, రైతులు, యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, రైతులు మరియు గ్రామస్తులు కలిసి ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసి వినతిపత్రం అందజేశారు. మార్చాల గ్రామ శివారులో రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో గ్రామ ప్రజలకు, రైతులకు, పర్యావరణానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన యూనిట్ ఏర్పాటు విషయంలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలన జరిపిన అనంతరం మాత్రమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. పల్లగుట్ట ప్రాంతంలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, అక్కడి భూములు మరియు పరిసర ప్రాంతాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామ ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా యూనిట్ ఏర్పాటు చేయవద్దని, ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యమని, గ్రామ పరిసర ప్రాంతాల్లో ఏ పరిశ్రమ లేదా యూనిట్ ఏర్పాటు చేసినా ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటుపై గ్రామ ప్రజల్లో ఉన్న అభ్యంతరాలను అధికారులు సానుకూలంగా పరిశీలించి, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, మాయని సుమంత రాజశేఖర్, రజిత మల్లేష్, పర్వత్ రెడ్డి, సికిందర్, అక్షయ విశ్వేశ్వర్, యాదిరాల యాదయ్య, బిజినపల్లి స్వాతి బాలరాజు, పల్స అనురాధ జంగయ్య, కంకల అలివేల జంగమయ్య, గ్రామ మాజీ ఎంపీటీసీ కడల సంతోష మల్లేష్, యువ నాయకులు వట్టేపు గణేష్ తదితరులు ప్రజల తరపున తమ అభ్యంతరాలను అధికారులకు వివరించారు.

# ఎస్ఐఆర్‌లో భాగంగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల

**సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్స్, అభ్యంతరాలు దాఖలు చేయాలి**

**అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల**

**అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చర్యలు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్**



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 17 (నినాదం):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ సోమవారం విడుదల చేశారు. 910 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్‌లో ప్రకటించారు.
ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఉండేలా చూడటంతో పాటు, అనర్హమైన లేదా నిబంధనలకు విరుద్ధంగా నమోదైన వివరాలను గుర్తించి సరిచేయడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించారని, ఎన్యూమరేషన్ ఫారాలను నమోదు చేసి సంబంధిత రికార్డులతో సరిపోల్చిన అనంతరం డ్రాఫ్ట్ జాబితా రూపొందించామని చెప్పారు. ప్రస్తుత ఓటర్ల వివరాలను 2002 నాటి జాబితాతో మ్యాపింగ్ చేసి కుటుంబ సంబంధాలు, చిరునామాలు తదితర వివరాలను కూడా పరిశీలించినట్లు తెలిపారు. జూన్ 10 నాటికి 880 పోలింగ్ కేంద్రాల్లో 7,31,632 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ అనంతరం వాటి సంఖ్య 910కి పెరిగింది. ఆగస్టు 17న విడుదల చేసిన డ్రాఫ్ట్ జాబితా ప్రకారం మొత్తం 6,18,592 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 3,11,395 మంది పురుషులు, 3,07,182 మంది మహిళలు, 15 మంది ఇతరులు, 579 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు. ఎస్ఐఆర్ పరిశీలనలో 22,669 మంది మరణించిన ఓటర్లు, 18,260 మంది ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని వారు, 20,396 మంది ఇతర జిల్లాలు లేదా నియోజకవర్గాలకు ఓటు మార్చుకున్న వారు ఉన్నట్లు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు.
డ్రాఫ్ట్ జాబితాపై ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని, వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరూ డ్రాఫ్ట్ జాబితాలో తమ పేరు, తండ్రి/భర్త పేరు, వయస్సు, లింగం, చిరునామా తదితర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. అర్హత ఉన్నప్పటికీ పేరు లేకపోతే గడువులోగా క్లెయిమ్ దాఖలు చేయాలని, వివరాల్లో తప్పులు ఉంటే సవరణకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.
చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం కీలకమని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్, ఎన్నికల డిటీ కల్పనతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి విధానాలతో మేలు

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**గద్వాల బ్యూరో ఆగస్టు 17( నినాదం ):** ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని, ముఖ్యంగా పంట మార్పిడి విధానాలతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమ వారం ఐడిఓసి సమావేశపు మందిరంలో కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశమై మాట్లాడారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలకు బదులుగా భిన్నమైన పంటలను సాగు చేయడం వలన నేల సారవంతం అవుతుందన్నారు. సెప్టెంబర్, అక్టోబర్‌లోను వర్షాలు పెద్దగా కురిసే అవకాశం లేదన్న వాతావరణ శాఖ సూచనల మేరకు అన్నదాతలు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టు లో నిలువ ఉన్న నీటిని తాగునీటి అవసరాలకి మాత్రమే వినియోగించడం జరుగుతుందన్నారు. జనాభా గణనలో భాగంగా జిల్లా స్థాయి సెన్సెస్ హ్యాండ్ బుక్ తయారీకి అవసరమైన సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్నందున నిర్దేశిత గడువులోగా ఓటర్ల అభ్యంతరాలను స్వీకరించి తప్పులు లేని, సమగ్ర, పారదర్శకమైన తుది ఓటరు జాబితా ప్రకటించేందుకు ఎస్ఐఆర్ ను ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. చికెన్ గునియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పి హెచ్ సి లతోపాటు ఇతర ఆసుపత్రులను వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తరచూ సందర్శిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలు, రెసిడెన్షియల్ పాఠశాలలను సంబంధిత అధికారులు తరచు సందర్శించాలని, అక్కడి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కొట్టే మాదిగలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలి

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు టీఎంఆర్పీఎస్ వినతి**



**కొత్తగూడెం ఆగస్టు 17 (నినాదం):** డప్పు కొడుతూ సంప్రదాయ కళను కొనసాగిస్తున్న మాదిగలకు నెలకు రూ. 5 వేల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎంఆర్పీఎస్) ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావుకు వినతిపత్రం అందజేశారు. టీఎంఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకులు సోమవారం ఎమ్మెల్యేను కలిసి పలు డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డప్పు కొట్టే మాదిగ కళాకారులకు నెలకు రూ. 5 వేల పెన్షన్ అందించాలని, మాదిగ దండోరా ఉద్యమకారులకు 200 గజాల చొప్పున స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అలాగే అర్హులైన దళితులకు ‘అంబేద్కర్ అభయహస్తం’ పథకం కింద రూ. 12 లక్షల ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సానుకూలంగా స్పందిస్తూ, మాదిగల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు జీడి శ్రీనివాస మాదిగ (జె. శ్రీను), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మచ్చ పృథ్వీరాజ్ మాదిగ, టిఎంవైఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మెర అశోక్ మాదిగతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ప్రజాపాలన

**సర్పంచ్ డా. రామావత్ లాల్ సింగ్**

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం):** ప్రజాపాలనలో భాగంగా పేదలకు అండగా



నిలిచేందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా చేయూత పింఛన్ కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కారేగాం తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ డా. రామావత్ లాల్ సింగ్, గ్రామ కార్యదర్శి సీతారాం ఆధ్వర్యంలో ప్రజల నుంచి చేయూత పింఛన్‌కు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో అర్హులైన పెదలకు ఒంటరి మహిళ లకు, వితంతువులకు , అంగ వైకల్యం ఉన్న లబ్ధిదారులు పాల్గొని తమ దరఖాస్తులను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ డా. రామావత్ లాల్ సింగ్ కోరారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు గ్రామస్థాయిలో అందేలా గ్రామపంచాయతీ కార్యాలయం ద్వారా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచన మేరకే వినియోగించాలి

**జిల్లా వైద్య అధికారి డాక్టర్ రామారావు**



**ఖమ్మం, ఆగష్టు 17(నినాదం ):** యాంటీబయాటిక్స్‌ను అవసరం ఉన్నప్పుడు మాత్రమే, వైద్యుల సూచన మేరకు సరైన మోతాదులో మరియు నిర్ణయించిన కాలవ్య వధి వరకు వినియోగించాలని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి ప్రజలకు సూచించారు. సాధారణ జలుబు, ఫ్లూ వంటి వైరస్‌ల వల్ల కలిగే అనేక ఇన్ఫెక్షన్లకు యాంటీబయాటిక్స్ పనిచేయవని తెలిపారు. వైరల్ ఇన్ఫెక్షన్లకు స్వయంగా యాంటీబ యాటిక్స్ తీసుకోవడం వల్ల ప్రయోజనం లేకపోవడంతో పాటు, యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ పెరిగే ప్రమా దం ఉందని పేర్కొన్నారు. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ పెరిగినప్పుడు సాధారణంగా చికిత్సతో నయం అయ్యే బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు కూడా చికిత్సకు స్పందించకపోవచ్చని తెలిపారు. దీనివల్ల వ్యాధి ఎక్కువకాలం కొనసాగడం, ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు చికిత్స ఖర్చులు పెరగడం వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు.

**ప్రజలు పాటించాల్సిన ముఖ్య సూచనలు..**

వైద్యుల సలహా లేకుండా యాంటీ బయా టిక్స్‌ను కొనుగోలు చేసి వాడకూడదు, ఇతరులకు సూచించిన యాంటీబయాటిక్స్‌ను తాము ఉపయోగించకూడదు అని– వైద్యుడు సూచించిన మోతాదు ,సమయపట్టికను కచ్చితంగా పాటించాలి అని,వైద్యుడు సూచించిన కోర్సును మధ్యలోస్వయంగా నిలిపివేయకూడదు. గిలిపోయిన యాంటీ బయాటిక్స్‌ను భవిష్యత్తులో స్వయంగా ఉపయోగించకూడదు అని, జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి ప్రతి అనారోగ్యానికి యాంటీబయాటిక్స్ అవసరం ఉండదని గుర్తించాలి అని,యాంటీబయాటిక్స్ వినియోగంపై సందేహాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి అని,వైద్యులు కూడా సరైన నిర్ధారణ ఆధారంగా అవసరమైన సందర్భాల్లో మాత్రమే యాంటీబయాటిక్స్‌ను సూచించాలని, ప్రజలకు వాటి బాధ్యతాయుత వినియోగంపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి సూచించారు, యాంటీబయాటిక్స్ దుర్వినియోగాన్ని అరికడదాం, యాంటీబయాటిక్ రెసిస్టెన్స్‌ను తగ్గిద్దాం – భవిష్యత్ తరాలకు సమర్థవంతమైన చికిత్సను కాపాడుదాం” అని ఆయన పేర్కొన్నారు.

## అక్రమ వేటగాళ్లను కఠినంగా శిక్షించాలి

**నవీన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు**



**ఖమ్మం, ఆగస్టు 17(నినాదం ):**. జంతువులను వేటాడటానికి అక్రమంగా వేటగాళ్లు విద్యుత్తు ఉచ్చులకు జంతువులతో పాటు సాధారణ మనుషులు ఫారెస్ట్ అధికారులు బలి అవుతున్నారు. వారి ఆగడాలకు అంతులేకుండా పోయింది. దీనిలో భాగంగా ఇటీవల కారేపల్లి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బానోతు దేవ్లా నాయక్ కుమారుడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ నాయక్ కర్తవ్య నిర్వహణలో భాగంగా ఫారెస్ట్ లో అక్రమంగా వేసిన విద్యుత్ తీగల కు తగిలి దుర్మరణం చెందారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, పిఎసిఎస్ అధ్యక్షులు, పుచ్చకాయల వీరభద్రం ధనియాకుల హనుమంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్ తదితరులు వారి కుటుంబాన్ని పరామర్శించి నవీన్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఇలాంటి అక్రమ వేటగాళ్లను, ఎంతటి వారైనా ఉపేక్షించకుండా భవిష్యత్తులో ఇలాంటి అధికారులను పోగొట్టుకోకుండా ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కుటుంబానికి మేము వెన్నుదన్నుగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య, ముత్యాల సత్యనారాయణ ఉన్నం వీరేందర్ రావూరి శ్రీనివాస్, ఏపూరి మల్లికార్జున్ దేగల ఉపేందర్ లక్ష్మణ్, మరియు గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజలో వీధిలైట్లు, ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలి




**గద్వాల ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం)** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో అవసరమైన ప్రాంతాల్లో వీధిలైట్లు, ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఐజ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికా రులకు వినతిపత్రం అందజేశారు. పట్టణం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రధాన రహదా రులు, కాలనీల్లో విద్యుత్ వెలుగులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఐజ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రత్యేకంగా ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కట్టకింద స్వామి దేవాలయం, సంకాపురం, బొక్కమ్మ భాయి, ఉప్పల రోడ్డు మార్గాల్లో లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేజీబీవీ పాఠశాల, పోలోనువాగు, బీసీ కాలనీ మార్గాల్లోనూ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణ సుంద రీకరణతో పాటు రాత్రివేళ ప్రజల భద్రతకు లైట్ల ఏర్పాటు ఎంతో అవసరమని నాయకులు పేర్కొన్నారు. వినతిపై అధికా రులు స్పందించి త్వరగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారు మైసమ్మ అమ్మవారి బోనాలు



**కల్వకుర్తి ఆగస్టు 17 (నినాదం):** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామ సమీపంలో ఉన్న కాటన్ మిల్ బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ స్థానిక సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ, బోనాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి అని మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన పెట్టుకుని అమ్మవారికి సమర్పించేందుకు తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అమ్మవారికి అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఊరేగింపు సందర్భంగా మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తితో బోనాలు సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో శాంతి సౌభ్రాతృత్వాలు నెలకొనాలని భక్తులు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. బోనాల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో అందంగా అలంకరించడంతో ఆలయ పరిసరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల రాకతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది. మహిళలు భక్తి పాటలు, బోనాల నృత్యాలతో ఉత్సవానికి మరింత శోభను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను ప్రతి సంవత్సరం సంప్రదా యబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సహకరించిన గ్రామ ప్రజలకు, భక్తులకు, యువతకు కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల జయజయధ్వానాలతో బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయ పరిసరాలు మార్మోగాయి. భక్తిశ్రద్ధల మధ్య జరిగిన బోనాల ఉత్సవాలు గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్, మండల అధ్యక్షుడు బల్ రెడ్డి, అర్చకులు దత్తశర్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు పుల్ల రెడ్డి, సభ్యులు మధన్ మోహన్ రావు, బాలయ్య, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు, యువజన సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

**అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి**



# జిల్లాస్థాయిలో ముసాయిదా ఓటరు జాబితా విడుదల

## సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 17 (నినాదం)**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ముసాయిదా ఓటరు జాబితాను సోమవారం విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా విడుదల సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలు, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా, మార్పులు లేదా సవరణలు అవసరమైనా 2026 సెప్టెంబర్ 16లోగా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి నిర్ణీత విధానంలో క్లెయిమ్‌లు, అభ్యంతరాలు లేదా సవరణలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు.

**జిల్లాలో 11,59,158 మంది ఓటర్లు**
జిల్లాలోని సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం మొత్తం 11,59,158 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వీరిలో 5,75,067 మంది పురుషులు, 5,84,027 మంది మహిళలు, 64 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని వివరించారు.

**నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు:**
35–నారాయణఖేడ్: 2,08,225 మంది
36–ఆందోల్: 2,22,581 మంది
38–జహీరాబాద్: 2,31,891 మంది
39–సంగారెడ్డి: 2,04,681 మంది
40–పటాన్‌చెరు: 2,91,780 మంది

అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు, అనర్హుల పేర్లు తొలగించి పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడమే SIR ప్రక్రియ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హత కలిగిన వ్యక్తులు, అలాగే ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు కోరుకునే వారు నిర్దేశిత గడువులోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు లేదా సవరణలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలించి అక్టోబర్ 15, 2026లోగా పరిష్కరించి, అనంతరం తుది ఓటరు జాబితాను రూపొందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలు సంబంధిత EROలు, AEROలు/తహసీల్దార్ కార్యాలయాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సైబరాబాద్‌లో మెరుగైన ట్రాఫిక్ భద్రతా చర్యలు

## ఖాజాగూడ, మల్కంచెరువుల్లో జేసీపీ ఆకస్మిక తనిఖీ

**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 17 (నినాదం)**
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో వాహనదారులకు సురక్షితమైన, మెరుగైన ట్రాఫిక్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సున్‌ప్రీత్ సింగ్ సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఖాజాగూడ, మల్కంచెరువు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్కడి ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఖాజాగూడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద ఏర్పాటు చేయతలపెట్టిన ప్రతిపాదిత నూతన యూ–టర్న్ ప్రాంతాన్ని జేసీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. ఖాజాగూడ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద ప్రస్తుతం ఉన్న పాత యూ–టర్న్‌ను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. దీనికంటే సుమారు 70 మీటర్ల ముందుగా కొత్త యూ–టర్న్‌ను ఏర్పాటు చేయాలని శేరిలింగంపల్లి ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. ఈ మార్పుల ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని, వాహనదారులు రాంగ్ రూట్‌లో ప్రయాణించడాన్ని పూర్తిగా నియంత్రించవచ్చని ఆయన తెలిపారు. అనంతరం మల్కంచెరువు వెనుక వైపు ఉన్న హైటెన్షన్ రోడ్డును సందర్శించి అక్కడ నెలకొన్న ట్రాఫిక్ రద్దీని ఆయన సమీక్షించారు. తక్కువ దూరంలోనే రెండు యూ–టర్న్‌లు ఉండటం వల్ల వాహనాల రాకపోకల్లో గందరగోళం ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నట్లు జేసీపీ గుర్తించారు. ఈ నేపథ్యంలో అతి తక్కువ దూరంలో ఉన్న ఆ రెండు యూ–టర్న్‌లను వెంటనే మూసివేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతను మరింత మెరుగుపరచడానికి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి వాహనాల సజావు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.



# నాగారం డివిజన్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం

**కీసర, ఆగస్టు 17, (నినాదం)**
ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం డివిజన్ అధ్యక్షులు భూమయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారం, రాబోయే కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని వజ్రేష్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ తో పాటు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, డివిజన్ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవారు ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

### కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ నివాసంలో అత్యంత వైభవంగా బోనాల వేడుకలు

**మల్కాజిగిరి, ఆగస్టు 17( నినాదం)**
అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో తన నివాసం వద్ద ఆదివారం బోనాల పండుగ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, మహిళలు, యువత, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

# రద్దు కుట్రను అడ్డుకోవాలి

## బీఆర్ఎస్ జిల్లా బీసీ సెల్ నాయకులు భూపతి శ్రీనివాసరావు



**చుంచుపల్లి ఆగస్టు 17 (నినాదం)**
పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక భరోసాగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ జిల్లా బీసీ సెల్ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పును సాకుగా చూపి పథకాలను ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి అంశంలో ప్రభుత్వం పలుమార్లు అవకాశం లభించినప్పటికీ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.కేసీఆర్ ప్రభుత్వం 2014లో ప్రారంభించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించాయని తెలిపారు. రూ.51 వేలతో ప్రారంభమైన ఆర్థిక సహాయాన్ని దశలవారీగా రూ.75,116 కు, అనంతరం రూ. 1,00,116కు పెంచినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకుండా పథకాన్నే బలహీనపరిచే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న అర్హులైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన పథకాన్ని కాపాడేందుకు ప్రభుత్వం న్యాయపరంగా బలమైన వాదనలు వినిపించాలని కోరారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించడంతో పాటు తులం బంగారం హామీని అమలు చేయాలని భూపతి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# ఖర్గేను అవమానించిన బీజేపీ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ నిరసన ర్యాలీ

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గంగేరి శ్రీహరి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

### పాల్గొన్న ఏఐసీ సి అబ్జర్వర్ దీపక్ రాథోర్, జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, నేరెళ్ల శారద,రియాజ్, దుద్దిళ్ల శ్రీనివాస్





**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 17 (నినాదం)**
ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన వేదికను మరుసటి రోజు 'శుద్ధికరణ' పేరుతో గంగాజలంతో శుభ్రం చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కుల, మత విద్వేషాలతో దేశాన్ని విభజించే ప్రయత్నాలను తిప్పికొడతామని నాయకులు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంగేరి శ్రీహరి ఆధ్వర్యం లో బీజేపీ నాయకుల చర్యలకు నిరసనగా చేపట్టిన ధర్నా కార్యక్రమం లో ఏఐసీసీ అబ్జర్వర్ దీపక్ రాథోర్ తో సహా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నేరెళ్ల శారద, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రియాజ్ , దుద్దిళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఐబీ నుండి మొదలుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు, అనంతరం క్యాంప్ ఆఫీస్ పక్కన ఉన్న పూలే, జగజ్జీవన్ రామ్ విగ్రహాల పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . దేశ ఐక్యత, సమగ్రత, సౌహార్దం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వర్ దీపక్ రాథోర్ మాట్లాడుతూ చంద్ర మండలం కు ప్రయాణిస్తున్న ఈ కాలం లో కూడా బీజేపీ నేతలు దళితుల పట్ల వివక్ష ను చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. మల్లికార్జున ఖర్గే దళితుడు కావడం వల్లే శుద్ధీకరణ చేశారని, కులం మతం పేరుతో బీజేపీ నాయకులు దేశాన్ని విభజిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇటీవల ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు విద్యార్థులు, యువత, సమాజం లోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకునేందుకు, పరిష్కారాల కోసం కృషి చేస్తున్నార న్నారు .సమాజంలో ఐక్యత, పరస్పర సౌహార్దం, సామరస్యం కొనసాగాలని ఆయన నిరంతరం కృషి చేస్తున్నారన్నారు . జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది కాంగ్రెస్ 'సంఘటన్ సృజన్' కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని ఏఐసీసీ పరిశీలకుడు దీపక్ రాథోర్ తెలిపారు. మరో 5–7 రోజుల పాటు జిల్లాలో పర్యటించి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616.1. ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**ఇ.-వేలం అమ్మకం ప్రకటన**
**(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకముకు) – (SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడే రూల్ 8(6) క్రింద)**
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద దిగువ తెలిపిన రుణ ఖాతాలో బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

**దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీ సీతారామ ఎలక్ట్రానిక్స్,** ఇంటి నెం. 4-174, మెయిన్ రోడ్, మేళ్లచెరువు, సూర్యాపేట, నల్గొండ-508246, తెలంగాణ, **2) పోలోజు రమాదేవి,** ఇంటి నెం. 4-3/3ఎన్, పోత్రు బజార్, మేళ్లచెరువు, మేళ్లచెరువు, నల్గొండ - 508246, తెలంగాణ, **3) పోలోజు సీతారామాచారి,** ఇంటి నెం. 4-3/3అఎన్, పోత్రు బజార్, మేళ్లచెరువు, మేళ్లచెరువు, నల్గొండ - 508246. **రుణ ఖాతా నెం. 29126902, మొత్తం రావలసిన బకాయి: 12.01.2026 నాటికి రూ. 21,71,085.2/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఒక్క వేల ఎనభై ఐదు మరియు పైసలు రెండు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ/అనుషంగిక ఖర్చులు/పూర్తి చెల్లింపు తేదీ వరకు వ్యయాలతో కలిపి.
**సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణ భారాలు ఏవైన ఉంటే వాటి వివరాలు: లేవు. సెక్యూరిటీల-1 షెడ్యూల్:** సూర్యాపేట జిల్లా మరియు మేళ్లచెరువు మం॥, మేళ్లచెరువు గ్రా॥, చాకలి బజారు వద్ద సర్వే నెం. 761/ఎలోని బ్లాక్ నెం. 4లో 71.00 చ॥గ॥ల స్థలం విస్తీర్ణముతో డోర్ నెం. 4-174 గల నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: జె. జగన్మోహిని ఇల్లు, దక్షిణం: ఆర్. రుక్మిణమ్మ ఇల్లు, తూర్పు: పి. బాల కోటిరెడ్డి ఇల్లు, పడమర: మేళ్లచెరువు నుండి కోదాడ వరకు ఆర్ & బి రోడ్డు.

| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | బయానా ఆఖరి తేది & సమయం | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|
| రూ. 63,40,300/- | రూ. 6,34,030/- | రూ. 20,000/- | 24.09.2026న సా. 06.00 గం॥ల వరకు | 25.09.2026న 11 AM to 12 Noon |

**టెండరు-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:**
(1) వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ఉంటుంది. (2) ఆసక్తి గల పాటదారులు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www. bankeauctions.com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవలిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేది మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము-II & III (వెబ్‌పోర్టల్ https//www.bankeauctions.com నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గుర్‌గాం, హర్యానా, పిన్: 122015, **ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions. com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/21/22/23, 7291981124/ 1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129ను** సంప్రదించవచ్చును. (3) కాగోరు పాటదారులు వేలం కోసం స్వయంగా హాజరై, స్వయంగా పాల్గొని అతను/ఆమె తానకు తానే/ఆమెకు ఆమె బిడ్డింగ్ చేస్తామని వ్రాత పూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి. అధీకృత వ్యక్తి అనుమతించబడరు. (4) కాగోరు పాటదారులు టెండరు ఫారాలను మేనేజర్, **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్,** చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, (5) కాగోరు పాటదారులు తమ బిడ్లను సీల్డ్ ఎన్వలప్‌లలో నిర్ణీత టెండరు ఫారంలో మాత్రమే అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి టెండరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన **24.09.2026న లేదా ఆలోగా సా. 06.00 గం॥ల** వరకు దాఖలు చేయాలి. (6) ఆస్తి తనిఖీ కోసం మరియు ఇతర వివరాల కోసం కాగోరు కొనుగోలుదారు **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్,** చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, **ఎ. నర్సింగ్ రావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515)ను సంప్రదించవచ్చును. ఆస్తి/లు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి మీద విక్రయించబడుతుంది.** (6) సీల్డు టెండర్లు కాగోరు పాటదారుల సమక్షంలో టెండరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన **25.09.2026న ఉ. 11.00 గం॥లకు** తెరవబడతాయి. సాధారణంగా అది క్లోజ్డ్ టెండర్ల రూపములో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్లోజ్డ్ టెండరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం హెచ్చుపాట పాడే వ్యక్తికి ఇవ్వబడుతుంది. అమ్మకం **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** ధృవీకరణకు లోబడి ఉంటుంది. (7) విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించి కాకుండా చెల్లించాలి. మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. కృతార్థుడైన పాటదారు పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి కృతార్థుడైన పాటదారు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు. (8) అమ్మకం సర్టిఫికేట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది. (10) విజయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వెయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి. (9) విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టిడిఎస్, జిఎస్‌టి ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి. (11) అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందసు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏదేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.
తేది: 17.08.2026, ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616.1. ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016
ఇ.-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకముకు) – (SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడే రూల్ 8(6) క్రింద)
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద దిగువ తెలిపిన రుణ ఖాతాలో బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

**దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) కుందన్ డైరీ ఫామ్,** సర్వే నెం. 107, లక్ష్మీ గార్డెన్ ఎదురుగా, హైదరాబాద్ రోడ్, నల్గొండ - 508001, తెలంగాణ. **2) పాల్‌రెడ్డి సరేన్ బాబు,** ఇంటి నెం. 6-9-102, రాఘవేంద్ర కాలనీ, హైదరాబాద్ రోడ్, నల్గొండ - 508001, తెలంగాణ. **3) పి. సీతారామ రెడ్డి,** ఇంటి నెం. 6-9-102, రాఘవేంద్ర కాలనీ, హైదరాబాద్ రోడ్, నల్గొండ - 508001, తెలంగాణ. **4) మెట్ట అనసూయ,** సర్వే నెం. 107, లక్ష్మీ గార్డెన్ ఎదురుగా, హైదరాబాద్ రోడ్, నల్గొండ - 508001, తెలంగాణ. **5) పాల్ రెడ్డి మృదుల,** ఇంటి నెం. 6-9-102, రాఘవేంద్ర కాలనీ, హైదరాబాద్ - 508001, తెలంగాణ. **రుణ ఖాతా నెం. 2786328, మొత్తం రావలసిన బకాయి: 23.02.2026 నాటికి రూ. 10,14,150.71/- (రూపాయలు పది లక్షల పద్నాలుగు వేల నూట యాభై మరియు పైసలు డెబ్బై ఒక్కటి మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ/అనుషంగిక ఖర్చులు/పూర్తి చెల్లింపు తేదీ వరకు వ్యయాలతో కలిపి.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణ భారాలు ఏవైన ఉంటే వాటి వివరాలు: లేవు.
**సెక్యూరిటీల షెడ్యూల్:** రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నల్గొండ పరిధిలోని నల్గొండ టౌన్ మున్సిపాలిటీ స్థానిక పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, నల్గొండ టౌన్ మరియు జిల్లా, పనగల్ ఏరియా, పద్మా నగర్ వద్ద మొత్తం ఏరియా 250.00 చ॥గ॥లు = 2-9.0 మీటర్లు కలిగి 1650.00 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ రూఫ్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 20 సంవత్సరాల వయసు గల మున్సిపల్ డోర్ నెం. 6-9-102 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 89, దక్షిణం: అమ్మకందారుల ఖాళీ ప్లాటు, తూర్పు: 33'0' వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 86.

| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | బయానా ఆఖరి తేది & సమయం | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|
| రూ. 1,24,92,200/- | రూ. 12,49,220/- | రూ. 20,000/- | 24.09.2026న సా. 06.00 గం॥ల వరకు | 25.09.2026న 11 AM to 12 Noon |

టెండరు-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
(1) వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ఉంటుంది. (2) ఆసక్తి గల పాటదారులు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www. bankeauctions.com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవలిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేది మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము-II & III (వెబ్‌పోర్టల్ https//www.bankeauctions.com నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గుర్‌గాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions. com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/21/22/23, 7291981124/ 1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129ను సంప్రదించవచ్చును. (3) కాగోరు పాటదారులు వేలం కోసం స్వయంగా హాజరై, స్వయంగా పాల్గొని అతను/ఆమె తానకు తానే/ఆమెకు ఆమె బిడ్డింగ్ చేస్తామని వ్రాత పూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి. అధీకృత వ్యక్తి అనుమతించబడరు. (4) కాగోరు పాటదారులు టెండరు ఫారాలను మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, (5) కాగోరు పాటదారులు తమ బిడ్లను సీల్డ్ ఎన్వలప్‌లలో నిర్ణీత టెండరు ఫారంలో మాత్రమే అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి టెండరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన 24.09.2026న లేదా ఆలోగా సా. 06.00 గం॥ల వరకు దాఖలు చేయాలి. (6) ఆస్తి తనిఖీ కోసం మరియు ఇతర వివరాల కోసం కాగోరు కొనుగోలుదారు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, ఎ. నర్సింగ్ రావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515)ను సంప్రదించవచ్చును. ఆస్తి/లు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి మీద విక్రయించబడుతుంది. (6) సీల్డు టెండర్లు కాగోరు పాటదారుల సమక్షంలో టెండరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన 25.09.2026న ఉ. 11.00 గం॥లకు తెరవబడతాయి. సాధారణంగా అది క్లోజ్డ్ టెండర్ల రూపములో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్లోజ్డ్ టెండరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం హెచ్చుపాట పాడే వ్యక్తికి ఇవ్వబడుతుంది. అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ధృవీకరణకు లోబడి ఉంటుంది. (7) విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించి కాకుండా చెల్లించాలి. మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. కృతార్థుడైన పాటదారు పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి కృతార్థుడైన పాటదారు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు. (8) అమ్మకం సర్టిఫికేట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది. (10) విజయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వెయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి. (9) విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టిడిఎస్, జిఎస్‌టి ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి. (11) అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందసు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏదేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.
తేది: 17.08.2026, ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616.1. ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016
ఇ.-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకముకు) – (SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడే రూల్ 8(6) క్రింద)
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద దిగువ తెలిపిన రుణ ఖాతాలో బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

**దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) లక్ష్మీ కిరాణం,** ఇంటి నెం. 16-10-135/5, శివా నగర్, మసీదు దగ్గర, వరంగల్-506002 తెలంగాణ, **2) రామజయ శ్రీ,** ఇంటి నెం. 16-10-135/5, శివా నగర్, మసీదు వరంగల్ దగ్గర- 506002, తెలంగాణ, **3) జంగం ఈశ్వర్ ప్రసాద్,** ఇంటి నెం. 16-10-135/5, శివా నగర్, మసీదు దగ్గర, వరంగల్- 506002, తెలంగాణ. **రుణ ఖాతా నెం. 43124403, మొత్తం రావలసిన బకాయి: 10.10.2025 నాటికి రూ. 18,99,473.08/- (రూపాయలు పద్దెనిమిది లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల డెబ్బై మూడు మరియు పైసలు ఎనిమిది మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ/అనుషంగిక ఖర్చులు/పూర్తి చెల్లింపు తేదీ వరకు వ్యయాలతో కలిపి.
**సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణ భారాలు ఏవైన ఉంటే వాటి వివరాలు: లేవు. సెక్యూరిటీల-1 షెడ్యూల్:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము వరంగల్ ఫోర్ట్ అధికార పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలోని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులలోని వరంగల్ జిల్లా & సిటీ, శివా నగర్ వద్ద 330.00 చ॥గ॥లు దానికి సమానమైన 275.91 చ॥మీ॥ల విస్తీర్ణముతో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంటి నెం. 16-10-135/5 గల ఖాళీ స్థలంతో కూడిన గృహము యావదాస్తి **సరిహద్దులు:** ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: వెంకటయ్య ఇల్లు, తూర్పు: జి. రమాదేవి ఇంటి నెం. 16-9-485/2, పడమర: ఎం. సదాశివరాం ఇంటి నెం. 16-10-135/1/ఎ.

| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | బయానా ఆఖరి తేది & సమయం | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|
| రూ. 23,53,000/- | రూ. 2,35,300/- | రూ. 20,000/- | 24.09.2026న సా. 06.00 గం॥ల వరకు | 25.09.2026న 11 AM to 12 Noon |

టెండరు-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
(1) వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ఉంటుంది. (2) ఆసక్తి గల పాటదారులు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www. bankeauctions.com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవలిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేది మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము-II & III (వెబ్‌పోర్టల్ https//www.bankeauctions.com నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గుర్‌గాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions. com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/21/22/23, 7291981124/ 1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129ను సంప్రదించవచ్చును. (3) కాగోరు పాటదారులు వేలం కోసం స్వయంగా హాజరై, స్వయంగా పాల్గొని అతను/ఆమె తానకు తానే/ఆమెకు ఆమె బిడ్డింగ్ చేస్తామని వ్రాత పూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి. అధీకృత వ్యక్తి అనుమతించబడరు. (4) కాగోరు పాటదారులు టెండరు ఫారాలను మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, (5) కాగోరు పాటదారులు తమ బిడ్లను సీల్డ్ ఎన్వలప్‌లలో నిర్ణీత టెండరు ఫారంలో మాత్రమే అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి టెండరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన 24.09.2026న లేదా ఆలోగా సా. 06.00 గం॥ల వరకు దాఖలు చేయాలి. (6) ఆస్తి తనిఖీ కోసం మరియు ఇతర వివరాల కోసం కాగోరు కొనుగోలుదారు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, ఎ. నర్సింగ్ రావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515)ను సంప్రదించవచ్చును. ఆస్తి/లు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి మీద విక్రయించబడుతుంది. (6) సీల్డు టెండర్లు కాగోరు పాటదారుల సమక్షంలో టెండరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన 25.09.2026న ఉ. 11.00 గం॥లకు తెరవబడతాయి. సాధారణంగా అది క్లోజ్డ్ టెండర్ల రూపములో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్లోజ్డ్ టెండరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం హెచ్చుపాట పాడే వ్యక్తికి ఇవ్వబడుతుంది. అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ధృవీకరణకు లోబడి ఉంటుంది. (7) విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించి కాకుండా చెల్లించాలి. మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. కృతార్థుడైన పాటదారు పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి కృతార్థుడైన పాటదారు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు. (8) అమ్మకం సర్టిఫికేట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది. (10) విజయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వెయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి. (9) విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టిడిఎస్, జిఎస్‌టి ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి. (11) అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందసు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏదేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.
తేది: 17.08.2026, ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

# సోలార్ పవర్‌లో స్వయం సమృద్ధి సాధించాలి!

సంపాదకీయం

దేశం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలని, విదేశాలపై ఆధారపడడం మానుకోవాలని ప్రధాని మోడీ ఎర్రకోట్ నుంచి ఇచ్చిన సందేశం ఆలోచింపచేసేదిగా ఉంది. అయితే దేశాన్ని స్వయం సమృద్ధిగా నిలపాల్సిన బాధ్యత పాలకులదే. ముఖ్యంగా ఇంధన, ఆహార రంగాల్లో మనం మరింత బలం కావాల్సి ఉంది. 140 కోట్ల జనాభా కలిగిన భారత్ తన ఇంధన అసవరాల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడు తోంది. 88.5 శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుం టోంది. సహజవాయువు, పెట్రోలియం ఇలా అన్నింటికి గల్ఫ్, రష్యా, అమెరికా వంటి దేశాలే దిక్కు. అంతర్జాతీయ పరిణామాలకు భారత ఇంధన భద్రత ఒడిదొడు కులకు లోనవుతోంది. ఇటీవల హోర్ముజ్ జలసంధి, ఇరాన్ అమెరికా యుద్ధం వల్ల భారత్ లో ఎల్పీజీ కొరత ఏర్పడింది. ఎక్కువ దిగుమతుల వల్ల విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ఒక్క యుద్ధం వస్తే ఎంతగా ఒడిదుడుకులకు లోనవుతాం. అందువల్ల సహజ వనరులను అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. విదేశాల నుంచి అదేపనిగా అవసరం ఉన్నా లేకున్నా దిగుమతలును చేసుకోవడం వల్ల దేశీయంగా ధరలు పరుగులు పెడుతున్నాయి. ఈ దుస్థితి నుంచి మనం బయటపడాలి. ముఖ్యంగా ఉప్పులు, పప్పులు, నూనెలపై ఆంక్షలు విధించుకోవాలి. దేశీయంగా ఆహార ఉత్ప త్తులను పెంచుకోవాలి. సేంద్రియ వ్యవసాయం తప్పనిసరి చేయాలి. ఇకపోతే గ్యాస్, పెట్ర తదితర ఉత్పత్తులపైనా ఆన్వేషణ సాగాలి. మన సముద్ర భాగాల్లోనే గ్యాస్ లేదా పెట్రోలియం నిల్వలు వెలుగులోకి వస్తే భారతదేశానికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రధాని మోడీ కూడా సముద్ర మథనం గురించి చెప్పారు. ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తూ.. సముద్ర మంథన్ ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. భారత జలాల్లో సముద్ర అడుగు భాగాల్లో ఇంధన వనరుల కోసం అన్వేషన కోసం ప్రభుత్వం చేప డుతున్న చర్యల్ని వెల్లడించారు. భారత్ తన ఇంధన అవసరాల్లో మెజారిటీ దిగుమతులపై ఆధార పడు తోంది. అయితే, గతంలో భారత్‌లో ఆఫ్‌షోర్ అన్వేషణకు సంబంధించిన ప్రాంతాల్లో దాదాపు 99 శాతం ప్రాంతాన్ని గతంలో 'నో`గో' జోన్‌లుగా ప్రకటించినట్లు, ఇప్పుడు వాటిలో చాలా ప్రాంతాలను అన్వేషణ కోసం తెరిచినట్లు ఆయన వెల్లడించారు. దీనివల్ల గ్యాస్, పెట్రోలియం వంటి ఇంధనాన్ని గుర్తించే ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. భారత్ ఇంధన నిల్వల్ని అన్వేషించేందుకు 'సముద్ర మంథన' అనే నేషనల్ ఆఫ్‌షోర్ ఎక్సప `లోరేషన్ స్కీమ్ ప్రక టించింది. భారతదేశ సముద్ర తీర ప్రాంతాల్లోని బేసిన్లలో చమురు, సహజ వాయువు నిల్వలను గుర్తించి భవిష్యత్తులో ఉత్పత్తి పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. 2026 జూలై 31న కేంద్ర మంత్రివర్గం ఈ పథకానికి 2030`31 ఆర్థిక సంవత్సరం వరకు రూ.84,084 కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో సముద్ర అడుగుభాగంలోని భౌగోళిక నిర్మాణాలను గుర్తించేందుకు సిస్మిక్ సర్వేలు, డీప్ సీ, అల్ట్రా డీప్ వాటర్ డ్రిల్లింగ్,సైంటిఫిక్ డ్రిల్లింగ్, సాధారణ ఆఫ్‌షోర్ మౌలిక వసతులు, చమురు`గ్యాస్ తయారీ వంటివి ఉంటాయి. ఈ పథకం ద్వారా 600 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా ఆయిల్ ఈక్వివలెంట్ హైడ్రోకార్బన్ నిల్వలు దేశానికి సమకూర్చవచ్చని, దేశీయ ఉత్పత్తి పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ ప్రకారం భారత్‌కు తొమ్మిది ఆఫ్‌షోర్ బేసిన్లు ఉన్నాయి. ఇవి మొత్తం సుమారు 17.3 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నాయి. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం నో`గో ఏరియా ప్రాంతాలను 13.67 లక్షల చదరపు కిలో మీటర్ల నుంచి 24,832 చదరపు కిలో మీటర్లకు తగ్గించారు. దీని ద్వారా భారత్‌కు చెందిన 23.6 లక్షల చదరపు కిలోవి టర్ల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్(ఇఇజి)లో సుమారు 99 శాతం ప్రాంతం అన్వేషణకు అందుబాటులోకి వచ్చింది. ఈ ఏరియాల్లో అన్వేషణ పెరుగు తుంది. అన్వేషణ పెరిగినంత మాత్రాన ఖచ్చితంగా గ్యాస్, పెట్రోలియం ఉంటుదని హామీ ఇవ్వదు. డీప్`సీ ఎక్స్‌ప్లోరేషన్ చాలా ఖరీదైనది, సాంకేతికంగా క్లిష్టమైనది, ఫలితాలు అని శ్చితంగా ఉండే పక్రియ. అందుకే మెరుగైన భౌగోళిక డేటా, మరిన్ని డ్రిల్లింగ్ కార్యకలాపాలు, కొత్త మౌలిక వసతుల ద్వారా అన్వేషణ నుంచి ఉత్పత్తి దశకు చేరే అవకాశాలను 'సముద్ర మథన' పెంచే ప్రయత్నం చేస్తోంది. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే భారత ఇంధన అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. అదే సమయంలో బయో ఇంధనాలపైనా ప్రయత్నాలు సాగాలి. పరిశోధనలు చేపట్టాల్సి ఉంది. సోలార్ పవర్ పరిశోధనలు విస్తృతం కావాలి. దీనిలో విజయం సాధిస్తే ఇంధన కొరతను అధిగమించవచ్చు. ఈ దిశగా పరిశోధనలు పెరగాలి. సోలార్ పవర్‌ను చౌకగా ఉత్పత్తి చేసుకునే దశకు చేరుకోవాలి. అప్పుడే మనకు భవిష్యత్ సులువు కాగలదు. అతిగా విదేవాలపై ఆధారపడాల్సిన ఆగత్యం పోతుంది. దీంతో ఇంధన అవసరాలతో పాటు, విద్యుత్ సంక్షోభం కూడా తొలగనుంది.

# మొగల్ విస్తరణను అడ్డుకున్న వీరుడు పాపన్న





## ఆగస్టు 18...సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

ఛత్రపతి శివాజీ సమకాలికుడు, మొగలాయి పాలకులను ఎదిరించిన ధీరుడు, సమర్థ నాయకుడు, పాలకుడు, తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక, బహుజన హృదయ విజేత సర్దార్ సర్వాయి పాపన్న. శివాజీ, ముస్లింల పాలనా అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణలో ముస్లింల పాలనా అంతానికి పోరాడాడు. శివాజీకి పాపన్న ఏ మాత్రం తక్కువ కాదు. దక్షిణ భారత దేశంలో మొగల్ సామ్రాజ్య విస్తరణను అడ్డుకున్న తొలి యోధుడు పాపన్నే. యావత్ భారత దేశాన్ని, దాదాపు ఆనాటి భారత రాజులు అందరినీ ఓడించిన ఔరంగ జేబు మాత్రం పాపన్న ముందు తల దించుకు న్నాడు. మళ్లీ అదే మొగల్ చక్రవర్తి తర్వాత వచ్చిన బహదూర్ షా తో సన్మానం చేయించు కున్న పోరాట యోధుడు సర్దార్ పాపన్న. అత్యంత క్రూరులు, భయంకరమైన మొగల్ సుల్తాన్లనే కాదు, గోల్కొండ సేనాధిపతులను, గవర్నర్ లనే ఎదిరించి నిలబడి, వారి దౌర్జన్యా లను, అక్రమాలను ప్రశ్నించాడు. బహుజనుల ఐక్యతతో
రాజ్యాధి కారం సంపాదించ వచ్చునని నిరూ పించాడు. పూలే కంటే ముందే సామాజిక న్యాయాన్ని ప్రపంచానికి అందించాడు. బలహీన కుటుంబంలో వర్గ పుట్టి 17 వ శతాబ్ది లోనే తెలంగాణ గడ్డపై పోరుబాట పట్టి, రాచరిక పునాదులను కదిలించిన ధీరో ధాత్తుడు సర్వాయి పాపన్న. పాపన్న సామాన్య గీత కార్మికుడు. తన మిత్రుడి మీద కాలు లేపిన నిజాం సైనికుడిని తన వద్ద ఉన్న గీత కత్తితో తల నరికిన ధీరుడు పాపన్న. తర్వాత తన మీద దాడికి వచ్చిన 10 మంది సైనికుల్ని మట్టుపెట్టి వాళ్ళ గుర్రాలను తీసుకొని కొంతమంది మిత్రులతో, దౌర్జన్యం చేస్తున్న నిజాం సైనికులని నరకటం మొదలు పెట్టాడు. అలా 1687 –1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటి కొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.

ధూల్మిట్ట శాసనం ప్రకారం ఆగస్టు 18, 1650 నాడు పాపయ్య, గౌడ్ కులంలో సర్వాయి పాపన్న నేటి వరంగల్ జిల్లా, జనగాం మండలం ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడు. తండ్రి ధర్మన్నగౌడ్ ను చుట్టు పక్కల వారు గౌరవంతో (ధర్మన్న దొర అనేవారు. తండ్రి చిన్నతనం లోనే చనిపోగా, తల్లి సర్వమ్మ కోరిక అతన్ని మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు. స్నేహితులైన చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాండ్లు, దూదేకుల పీర్ మహ్మద్, కొత్వాల్ మీర్ సాహెబ్ తో గెరిల్లా సైన్యాన్ని తయారు చేశాడు. అగ్రకుల భూస్వాములు, వ్యాపారుల గడీలపై, కోటలపై దాడి చేశాడు. సంపదను బహుజన పేదలకు పంచాడు. గడీల్లో బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల ప్రజలను విడిపించాడు. బాల్యంలో పశువులను కాస్తూ ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గమ నించాడు. తల్లి సర్వమ్మ పెంపకంలో గారాబంగా పెరిగాడు. పాపన్న వంశం శైవ మతస్థులు కాగా, యుక్త వయసు వచ్చే నాటికి క్రమ క్రమంగా వ్యతిరేకించాడు.

గోల్కొండ కుతుబ్ షాహి రాజవంశం నియంత్రణ లోకి రాగా, తురుష్క సైనికులు వివిధ పన్నులు, శిస్తులను ప్రజలను హింసలకు, ఇబ్బందులకు గురిచేస్తూ, కులాల, మతాల పేర్లతో పీడించి వసూలు చేసేవారు. అలాగే గౌడ కులం వారికి తాటి చెట్లకు పన్ను వేశారు. తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్లేదారిలో, పాపన్న కల్లు అమ్ముకొనే మండువాలో, కల్లు తాగి డబ్బులు ఇవ్వకపోగా, పాపన్న స్నేహితుడు ఒకరు ధన రాసులు ఉన్నా, కల్లు తాగి డబ్బులు ఇవ్వలేని నిరుపేద తురుష్క సైనికులు వెళ్లిపోవుటకు సిద్ధం అయ్యారా అని సరసంగా అన్నాడు. తురుష్క సైనికుల్లో ఒకడు కోపంతో పాపన్న స్నేహితున్ని తన్నుటకు కాలు ఎత్తాడు. అది చూసిన ఆ క్షణంలో కోపోద్రిక్తుడైన పాపన్న తన వద్ద కల్లు గీయడానికి ఉపయోగించే గీత కత్తి, మారు కత్తిలో ప్రాణ స్నేహితున్ని తన్నుటకు కాలు ఎత్తిన సైనికున్ని మెడ నరికాడు, మిగతా సైనికులు తన మీదికి రాగా, బలవంతుడైన పాపన్న వారిని కూడా హత మార్చాడు. మెల్లగా తురుష్క రాజ్యంలో విప్లవకారుడు అయ్యాడు. పాపన్న, అతని స్నేహితులతో కలసి తిరుగు బాట్లు ప్రారంభిం చాడు. అలా మొదలైన తిరుగు బాటుతో ఆయుధాలు, గుర్రాలు, డబ్బులు కూడా సమకూర్చు కున్నాడు. యుద్ధ విద్యలు నేర్చు కున్నాడు. పేదవారికి డబ్బులు సహాయం చేయడంతో పాపన్న పేరు జనగాం ఏరియాలో మారు మ్రోగింది. యువకులు పెద్ద సంఖ్యలో పాపన్న వద్ద సైనికులుగా చేరారు. వారికి యుద్ధ విద్యలు నేర్పించి, అతి తొందరలోనే 3 వేల మందిని సొంతంగా సైనికులగా సమకూర్చు కున్నాడు.

బహదూర్ షా గోల్కొండ కోట ముట్టడి చేయ డానికి అనేక వేల మంది బలగాలను పంపగా, మార్చి 1710 వరకు కొనసాగిన సుదీర్ఘమైన యుద్ధం జరుగుచున్న రోజుల్లోనే ఓ రాత్రి పాపన్న బావమరిది చేత పట్టుబడ్డాడు. కొద్ది రోజుల తరువాత హతమార్చ బడ్డాడు. తలను నరికి బహదూర్ షాకు బహుమానంగా పంపారు. మొండాన్ని గోల్కొండ కోట గుమ్మానికి వేలాడ దీశారు.

పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఆయన అనేక ప్రజామోద యోగ్య పనులు చేశాడు. ఆయన రాజ్యంలో సామాజిక న్యాయం పాటిం చేవాడు. తాటికొండలో చెక్ డాం నిర్మించాడు. ఎల్లమ్మకు పరమ భక్తుడై, హుజురాబాద్ లో ఎల్లమ్మగుడి కట్టిం చాడు. పాపన్న గొప్పత నాన్ని తెలుసుకున్న బ్రిటిష్ వారు లండన్ మ్యూజియంలో ఆయన ఫోటోను పెట్టుకు న్నారు.
ఆదిలాబాదు జిల్లా, నిర్మల్లో 2012 జూలై 30 నాడు సర్వాయి పాపన్న విగ్రహం ప్రతిష్ఠించ బడింది. 2012 ఆగస్టు 18 నాడు కరీంనగర్ జిల్లా సర్వాయిపేట గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహం నాటి కరీంనగర్ లోకసభ సభ్యుడు పొన్నం ప్రభాకర్ చే ఆవిష్కరించ బడింది. ఇటీవలి కాలంలో పాపన్న గొప్పతనా నికి క్రమంగా గుర్తింపు వస్తోంది. తెలంగాణ ప్రాంతంలో పరాయి పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా, అన్యాయానికి ధిక్కారంగా, ఆత్మ గౌరవ నినాదంతో అధికారం చేపట్టిన తెరాస ప్రభుత్వ హయాంలో సర్దార్ పాపన్నకు సముచిత స్థానం, గౌరవం కల్పించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండి పెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494



# భాజపా జాతీయ కార్యవర్గంలో తెలంగాణకు దక్కని చోటు:

## వ్యూహాత్మక విరామమా? పునరాలోచనకు సంకేతమా?

రాజకీయ రంగస్థలంపై ప్రతీ మార్పు ఒక బలమైన సంకేతాన్ని, ప్రతీ నిశ్శబ్దం ఒక లోతైన అంతర్మథనాన్ని ఆవిష్కరిస్తుంది. భారతీయ జనతా పార్టీ జాతీయ నూతన కార్యవర్గ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో తెలంగాణ నేతలకు జాతీయ పదాధికారుల స్థాయిలో కొత్తగా స్థానం దక్కకపోవడం ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాం శంగా మారింది. జాతీయ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్య దర్శులు, కార్యదర్శుల కూర్పుతో కూడిన భారీ జాతీయ బృందాన్ని ప్రకటించిన వేళ, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల సమతూకాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్పటికీ, ఎదుగుతున్న తెలంగాణ విభాగానికి ఆశించిన నూతన ప్రాతినిధ్యం దక్కకపోవడం గమనార్హం. స్మృతి ఇరానీ, పీయూష్ గోయల్, వసుంధర రాజే, రామ్ మాధవ్, బైజయంత్ పాండా వంటి హేమాహేమీలతో కూడిన జాతీయ కూర్పులో సామాజిక న్యాయం, మహిళా సాధికారత, మైనారిటీ ప్రాతినిధ్యాలకు పెద్దపీట వేసినప్పటికీ, దక్షిణాదిలో అత్యంత కీలకమైన రాజకీయ క్షేత్రంగా మారిన తెలంగాణను జాతీయ సంస్థాగత కేంద్ర బిందువుగా మలచడంలో ఎక్కడో ఒక వ్యూహాత్మక విరామం కనిపించిందన్న భావన రాజకీయ పరిశీలకుల్లో వ్యక్తమవుతోంది.

ఈ పరిణామాన్ని క్షుణ్ణంగా అవగతం చేసుకోవాలంటే తెలంగాణలో గత కొన్నేళ్లుగా భాజపా సాధించిన క్రమబద్ధమైన ఎన్నికల ప్రస్థానాన్ని, గణాంకాల పూర్వా పరాలను నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. ఒకప్పుడు పరిమిత స్థానాలకే పరిమితమైన కమల దళం, 2019 లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా నాలుగు స్థానాలు (సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్) గెలుచుకుని తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఆ తర్వాత దుబ్బాక, హుజూరాబాద్ ఉపఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రదర్శించిన దూకుడు పార్టీలో నూతనోత్తేజాన్ని నింపింది. 2023 శాసనసభ ఎన్నికల్లో సుమారు 13.9 శాతం ఓటు బ్యాంకుతో 8 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుని శాసనసభలో తన బలాన్ని ఇనుమడింప జేసుకుంది. ఇక 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏకంగా 8 లోక్‌సభ స్థానాలను చేజిక్కించుకుని, అధికార కాంగ్రెస్‌తో సమానమైన సీట్లను సాధించడమే కాకుండా సుమారు 35 శాతం ఓట్ల వాటాను రాబట్టింది. ప్రస్తుతం లోక్‌సభలో జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడం నాగేశ్ రూపంలో ఎనిమిది మంది బలమైన ప్రతిని



ధులు పార్లమెంట్‌లో ఉన్నారు. ఇంతటి విశేష ప్రజాద రణ, పార్లమెంటరీ ప్రాతినిధ్యం ఉన్న రాష్ట్రానికి కేంద్ర సంస్థాగత విభాగంలో నూతన అవకాశాలు లభించక పోవడం సాధారణ కార్యకర్తల్లో సైతం సహజంగానే ప్రశ్నలను రేకెత్తిస్తోంది.

గత కాలపు రాజకీయ విన్యాసాలను పరిశీలిస్తే, తెలంగాణ నేతలు జాతీయ వేదికలపై ప్రత్యేక ముద్ర వేసిన చరిత్ర స్పష్టంగా గోచరిస్తుంది. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా విశేష పాత్ర పోషించగా, బండి సంజయ్ కుమార్ దూకుడు రాజకీయాలతో క్షేత్రస్థాయి శ్రేణులను నడిపించి జాతీయ ప్రధాన కార్య దర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. డీకే అరుణ జాతీయ ఉపాధ్యక్షురాలిగా వ్యవహరించారు. గతంలో బంగారు లక్ష్మణ్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన ఘనత, సి. విద్యాసాగర్‌రావు వంటి నేతల అనుభవం పార్టీ జాతీయ నిర్మాణంలో ఈ ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యాన్ని నిరూపించాయి. ప్రస్తుతం కేంద్ర మంత్రి వర్గంలో కిషన్ రెడ్డి, సహాయ మంత్రిగా బండి సంజయ్ కీలకమైన అధికారిక బాధ్యతల్లో ఉన్నప్పటికీ, పార్టీ యంత్రాంగాన్ని శాసించే జాతీయ సంస్థాగత పదాధికారుల జాబితాలో రాష్ట్రానికి దక్కాల్సిన ప్రాతి నిధ్యంపై భిన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. కేంద్ర అధికార నిర్వహణలో రాష్ట్ర నేతలు నిమగ్నమైనందున, సంస్థాగత బాధ్యతలను ఇతర రాష్ట్రాలకు మళ్లించారా లేక ఇది నాయకత్వ సమీకరణల్లో వచ్చిన ప్రాధాన్యతా మార్పా అన్నది ఆసక్తికరంగా మారింది.

అయితే, ఈ పరిణామాన్ని కేవలం నిర్లక్ష్యంగానో లేక విశ్వాస రాహిత్యంగానో పరిగణించడం తొందరపాటు విశ్లేషణే అవుతుంది. అఖిల భారత రాజకీయ పక్షాల విస్తరణలో ప్రాంతీయ సమీకరణలు, ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ఆవశ్యకతలు, సామాజిక వర్గాల సమ తుల్యత ప్రధాన పాత్ర పోషిస్తాయి. తాజా పునర్వ్యవస్థీ కరణలో పది మంది మహిళలకు, ఆరుగురు మైనారిటీ ప్రముఖులకు ప్రాధాన్యం ఇవ్వడం వెనుక దేశవ్యాప్త విస్తరణ వ్యూహం దాగి ఉంది. తెలంగాణ నేతలు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంలో, పార్లమెంటులో విశేష ప్రాతినిధ్యం వహిస్తున్న దృష్ట్యా, రాష్ట్ర నేతలను జాతీయ స్థాయి కంటే రాష్ట్ర క్షేత్రస్థాయి రాజకీయాలకే పరిమితం చేయాలని అధిష్ఠానం భావించి ఉండవచ్చు. అధికార కాంగ్రెస్ ప్రజాపాలనపై నిరంతర నిఘా ఉంచడం, క్షేత్రస్థాయిలో పుంజుకు నేందుకు శ్రమిస్తున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాజకీయ స్థానాన్ని ఆక్రమించడం తెలంగాణలో భాజపా ముందున్న తక్షణ లక్ష్యాలు.

"విత్తనమొకటే అయినా నేల బట్టి ఫలము మారును" అన్న లోకోక్తి చందంగా, ఢిల్లీ పీఠంపై రూపొందించే ఏకీకృత జాతీయ వ్యూహాలు స్థానిక నేల స్వభావానికి తగినట్లుగా పరివర్తన చెందినప్పుడే విజయాలు సాధ్య మవుతాయి. ప్రజాకవి కాళోజీ నారాయణరావు "నా గొడవ"లో ప్రబోధించినట్లుగా, ప్రజా చైతన్యాన్ని, ప్రాంతీయ ఆకాంక్షలను ఎప్పటికప్పుడు ఒడిసి పట్టు కోవడమే ప్రజాస్వామ్య రాజకీయాల మౌలిక సూత్రం. తెలంగాణ సమాజం ఉద్యమ చైతన్యంతో, సునిశిత రాజకీయ పరిజ్ఞానంతో కూడుకున్నది. ఇక్కడ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా స్థిరపడాలంటే కేవలం కేంద్ర మార్గదర్శకాలే కాక, బలమైన స్థానిక అస్తిత్వం, బడుగు బలహీన వర్గాలను కలుపుకుపోయే సామాజిక సమన్వయం, గ్రామస్థాయి పోలింగ్ బూత్ నిర్మాణ పటిష్ఠత అత్యంత ఆవశ్యకం.

ఈ పరిణామం రాష్ట్ర నాయకత్వానికి ఒక ఆత్మ పరిశీ లనాత్మక సంకేతంగా భావించవచ్చు. పదవుల కేటాయింపు కంటే ప్రజాక్షేత్రంలో సాధించే
పోరాటాలే పార్టీ భవితవ్యాన్ని నిర్దేశిస్తాయి. రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు బూత్ స్థాయి నుంచి మండల, జిల్లా కమిటీల వరకు బలమైన నెట్‌వర్క్ నిర్మించడం, రైతు, నిరుద్యోగ, ప్రజా సమస్య లపై నిరంతర ఆందోళనలు చేపట్టడం ద్వారానే పార్టీ పునాదులు విస్తరిస్తాయి. జాతీయ నిర్ణయాల్లో రాష్ట్రానికి స్వరం ఎంత అవసరమో, రాష్ట్ర నేలపై ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం అంతకంటే ప్రధానం. ఈ నిర్ణయం తెలంగాణలో భాజపా ప్రస్థానానికి ముగింపు కాబోదు; పదునైన క్షేత్రస్థాయి కార్యాచరణకు, ఆత్మ శోధనకు, సరికొత్త రాజకీయ సమీకరణల నిర్మాణానికి నాందిగా మారే సరికొత్త అవకాశాల గవాక్షం.

# రొమ్ము క్యాన్సర్ భూతం ముంగిట్లో మహిళా లోకం !

**(18 ఆగష్టు "ప్రపంచ రొమ్ము క్యాన్సర్ పరిశోధన దినోత్సవం" సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా మహిళా లోకానికి రొమ్ము క్యాన్సర్ శాపంగా, ప్రాణాంతకంగా మారుతోంది. రొమ్ములో కణజాలం నియంత్రణ లేకుండా పెరగడంతో ట్యూమర్లు లేదా గడ్డలు ఏర్పడి బ్రెస్ట్ క్యాన్సర్ రోగానికి దారి తీస్తుంది. 2022లో దాదాపు 2.3 మిలియన్ల ప్రపంచ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ గుర్తించబడడం, 6.7 లక్షల మహిళలు ఆ ప్రమాదకర వ్యాధితో పోరాడి ప్రాణాలు వదలడం జరిగింది. పౌర సమాజంలోని తల్లులు, సోదరీమణులు, స్నేహి తురాళ్లు, కూతుర్లు రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా పురుష సమాజం తగు జాగ్రత్తలు తీసుకుంటూ వారిలో వ్యాధి పట్ల అవగాహన పెంచాలి. వ్యాధి సోకిన మహిళలకు ఆత్మవి శ్వాసం, ధైర్యం నూరి పోయాలి. క్రమం తప్పకుండా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలి. వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెప్పాలి.

**ప్రపంచ రొమ్ము క్యాన్సర్ పరిశోధన దినోత్సవం-2026:**

అభివృద్ధి చెందిన దేశాల్లో రొమ్ము క్యాన్సర్ వ్యాధి నుంచి 90 శాతం, భారత్‌లో 66 శాతం, అల్పాదాయ దేశాల్లో 40 శాతం వరకు మహిళలు బయట పడడం జరుగుతోంది. వైద్య ఆరోగ్యశాఖలు ఇతర సంస్థల సమన్వయంతో రొమ్ము క్యాన్సర్ నుంచి మహిళలను రక్షించాలి. ప్రాణాంతకమైన రొమ్ము క్యాన్సర్ నిర్మూలన ప్రయత్నాల్లో భాగంగా పరిశోధనలు కొనసా గిస్తూ, ప్రాణాంతక వ్యాధిని కట్టడి చేయడం పట్ల ప్రజలకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రతి ఏట 18 ఆగష్టు రోజు "ప్రపంచ రొమ్ముక్యాన్సర్ పరిశోధన దినోత్సవం (వరల్డ్ బ్రెస్ట్ క్యాన్సర్ రీసెర్చ్ డే)" పాటించడం ఆనవాయితీగా మారిపోయింది. సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ, తొలి దశలో గుర్తించడం, సరైన వైద్యం చేయించుకోవడం వల్ల రొమ్ము క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయడానికి అవకాశం ఉన్నది. రొమ్ము క్యాన్సర్‌ను ఎదుర్కోవ డానికి, నిర్మూలించడానికి అవసరమైన అత్యాధు నిక పరిశోధనలు చేయడం గూర్చి నొక్కి ప్రకటిం చడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. ఈ వ్యాధి నిర్మూలన పరిశోధనలు చేయడానికి నిధుల కేటాయింపు, పరిశోధన ప్రయోగశాల లను నెలకొల్పడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానా లను వినియోగించుకోవడం, రోగ నిర్ధారణలో స్పష్టత పెంచుకోవడం, మహిళలు స్వయంగా తేలికైన పరీక్షలు చేసుకుంటూ రొమ్ము క్యాన్సర్ గడ్డలను గుర్తించడం పట్ల అవగాహన పెంచడం, నూతన చికిత్స పద్ధతులను అమలులోకి తీసుకు రావడం, రోగుల ప్రాణాలను కాపాడడం, పరిశో ధకుల సేవలను గుర్తించడం, రోగుల సంరక్షకు లకు జాగ్రత్తలు తెలియజేయడం, పరిశోధకుల ప్రయత్నాలను మద్దతు ఇవ్వడం కొనసాగాలి. రొమ్ము క్యాన్సర్ రోగ లక్షణాల్లో రొమ్ములో గడ్డలు ఏర్పడడాన్ని గుర్తించడం, కొత్త వైద్య చికి త్సలను ప్రోత్సహించడం నిరంతరాయంగా సాగి పోవాలి.

రొమ్ము క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా వైద్యులు సూచించిన జీవనశైలి మార్పులు తప్పని సరిగా చేసుకోవాలి. శరీర బరువును అదుపులో పెట్టుకోవడం, పోషకాహారం తీసుకోవడం, రోజు వ్యాయామం చేయడం, మద్యం/ఆల్కహాల్/పొగాకు లాంటి దురలవాట్లకు దూరంగా ఉండడం, శిశువులకు తల్లులు రొమ్ముపాలు పట్టించడం, తరుచుగా పరీక్షలు చేయించుకోవడం, తొలి దశలో గుర్తించి పూర్తిగా నయం చేయించుకో వడం లాంటి అంశాలను మహిళలతో పాటు పురుష సమాజం కూడా తెలుసుకొని మన కుటుంబాల్లోకి రొమ్ము క్యాన్సర్ రాకుండా తగు జాగ్రత్తలతో అడ్డుకట్ట వేద్దాం. రొమ్ము క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోవడాన్ని తెలివిగా తప్పిద్దాం. రొమ్ము వాపు, రొమ్ము ఆకారం లేదా పరిమాణం మారడం, రొమ్ములోంచి రక్తం లాంటి ద్రవాలు కారడం, నిపుల్ లేదా చనుమొనలు మృదుత్వం మారడం లేదా నొప్పి రావడం లాంటివి అతి ముఖ్యమైనవని గమనించాలి. రొమ్ములో గడ్డలు ఏర్పడినట్లు గమనించిన మహిళలు వెంటనే వైద్య నిపుణులను సంప్రదించిన వెంటనే చికిత్స ప్రారంభించాలి. రొమ్ము క్యాన్సర్ ప్రచారంలో పింక్ రిబ్బన్లు ధరించి అంకితభావంతో ప్రాణాలు కాపాడే అమూల్య సేవలు అందించాలి.

వందల రకాల క్యాన్సర్లలో రొమ్ము క్యాన్సర్ ముప్పు అధికంగా మారుతుంది. పేదరి కంతో పోరాడుతున్న అభాగ్య మహిళల్లో ఇలాంటి ప్రాణాంతక వ్యాధి గురించి అవగాహన లేదు. ఈ పరిస్థితుల్లో కుటుంబ పెద్దలు తమదైన శైలిలో లేదా నిపుణులతో అవగాహన పెంచాలి. చేతులు కాలక ముందే ఆకులు సిద్దం చేసుకో వాలి. వ్యాధి రాకుండానే జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాధి వచ్చినా తొలి దశలోనే పరీక్షలు చేయిం చుకొని వైద్యాన్ని కొనసాగించాలి. వ్యాధి చికిత్స కన్న నివారణ మార్గాలే మిన్న అని నమ్మాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు

**ప్రాజెక్టుకలు వచ్చే నీళ్లు కూడా తగ్గిపోయాయి**

**సాగు,తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి**

**నీటిని పొదుపుగా వాడుకోవడం అవసరం**

**అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ప్రకటన**

**అమరావతి,ఆగస్టు17(నినాదం):** ఎల్‌నినో ప్రభావంతో ఎక్కడ చూసినా తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈసారి ప్రాజెక్టులకు వచ్చే నీళ్లు కూడా తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పైనుంచి నీళ్లు రాకుంటే శ్రీశైలం, నాగార్జున సాగర్‌పై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. ముందు జాగ్రత్త వహించి నీటిని పొదుపుగా వాడి పలు ప్రాజెక్టుల్లో నీరు నిల్వ చేసుకున్నామన్నారు. ప్రస్తుతం పెద్ద ప్రాజెక్టుల్లో 586 టీఎంసీల నీళ్లు ఉన్నాయని తెలిపారు. గోదావరి డెల్టా తప్ప ఎక్కడ వరిపంట వేసినా ఇబ్బందులు వస్తాయి. నీళ్లు లేక పంటలు ఎండిపోయే పరిస్థితులు రావొచ్చు. నీటి విడుదలలో తాగునీటికి, పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. కర్నూలు జిల్లాలో ఈసారి ఉల్లి సాగు తగ్గవచ్చు. నీటిని తక్కువగా తీసుకునే పంటలను ప్రోత్సహిస్తున్నాం. ఎమ్మెల్యేలు, మంత్రులు వారి ప్రాంతాల్లో ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలి. రైతుల నుంచి వచ్చే పంటలబీమా దరఖాస్తులు పెరిగాయి. పంటలబీమాలో దేశంలోనే ఐదో స్థానంలో ఉండటం మనకు గర్వకారణం'అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సాధారణ వర్షపాతం కంటే తీవ్రమైన లోటు కనిపిస్తోందని చెప్పారు.

సోమవారం అసెంబ్లీలో ఎల్‌నినోపై చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అసెంబ్లీ వేదికగా ఎల్‌నినో విషయమై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కావేరి జలాల విషయంలో తమిళనాడు`కర్ణాటక మధ్య జరుగు తున్న వివాదంలో సుప్రీం కూడా జోక్యం చేసు కుందని తెలిపారు. 'గ్రామాల మధ్య, రాష్ట్రాల మధ్య, దేశాల మధ్య కూడా నీటి సమస్యలు వస్తున్నాయి. 2026 జూన్`డిసెంబర్ వరకు 867 మిల్లీ మీటర్ల వర్షపాతం పడాల్సి ఉంటే.. కేవలం 557 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదవుతుం దని ఓ అంచనా.



## "పేదల భూములను గుంజుకుంటే మీ మెడలు వంచుతాం"

**రైతుల ధర్నా శిబిరాన్ని సందర్శించిన ఎంపీ ఈటెల రాజేందర్**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మండలం బౌరంపేటలో సర్వేనెంబర్ 472లో దళిత రైతులు చేస్తున్న భూ పోరాటానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మద్దతు తెలిపారు. సోమవారం ధర్నా శిబిరాన్ని సందర్శించి బాధిత రైతులతో మాట్లాడారు. ఐదు తరాలుగా సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోందని రైతులు ఎంపీకి వివరించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ బౌరంపేట లోని 472 సర్వే నెంబర్లు మొత్తం 31 ఎకరాల భూమి ఉంది. అందులో 11 ఎకరాలను సబ్ స్టేషన్ కోసం కేటాయించడం జరిగింది. ఇప్పుడు 20 ఎకరాల దళితల భూమిపై ప్రభుత్వ కన్ను పడింది. పేదల భూములు గుంజుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. భూముల విషయంలో రేవంత్‌రెడ్డి రీసెర్చ్ స్కాలర్‌గా మారారని విమర్శించారు. బౌరంపేట దళిత రైతులకు బీజేపీ పూర్తిగా అండగా ఉంటుందని, పేదల భూములపై దౌర్జన్యం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. "పేదల భూములను గుంజుకుంటే మీ మెడలు వంచుతాం" అంటూ ఈటల రాజేందర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్రభుత్వానికి భూమి అవసరమైతే రైతులతో చర్చించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, దళిత రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ వక్ఫ్ బోర్డులో ఏం జరుగుతోంది ?

**ఆటోనగర్ షాపుల పేరుతో యువత నుంచి లక్షల్లో వసూళ్ల ఆరోపణ.. ఏళ్లు గడుస్తున్నా దక్కని దుకాణాలు**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 17 (నినాదం)**

వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నాగనూలు రోడ్డు కుడివైపులో గల వక్ఫ్ స్థలంలో ఆటోనగర్ నిర్మించి ముస్లిం యువతకు ఉపాధి కల్పిస్తామని, షాపుల అడ్వాన్స్ పేరుతో లక్షల్లో డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరి వద్ద రూ.లక్ష రూపాయలు తీసుకుని రసీదు రూ.10 వేలకు మాత్రమే ఇచ్చారనే ఆరోపణలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారి తీశాయి. డబ్బులు చెల్లించి ఏళ్లు గడుస్తున్నా షాపులు కేటాయించకపోవడంతో పలువురు యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



### అడ్వాన్స్ ల పేరుతో వసూళ్లా ?

ఆటోనగర్ లో షాపులు కేటాయిస్తామని చెప్పడంతో తమ భవిష్యత్తుకు ఆధారం దొరుకుతుందని ఆశపడ్డ యువత నుంచి ఒక్కొక్కరి వద్ద వివిధ మొత్తాల్లో డబ్బులు తీసుకున్నట్లు బాధితులు చెబుతున్నారు. అయితే తాము చెల్లించిన మొత్తానికి, తమకు అందించిన రసీదులో నమోదైన మొత్తానికి భారీ వ్యత్యాసం ఉందని కొందరు ఆరోపిస్తున్నారు. రూ.లక్ష చెల్లిస్తే రూ.10 వేల రసీదు ఇవ్వడం వెనుక అసలు వ్యవహారం ఏమిటన్నది తేలాల్సి ఉంది.

### షాపులు ఎక్కడ.. డబ్బులు ఎక్కడ ?

షాపుల కోసం డబ్బులు చెల్లించిన యువత ఏళ్లుగా ఎదురుచూస్తున్నా ఆటోనగర్ నిర్మాణం ముందుకు సాగడం లేదని వాపోతున్నారు. షాపులు వస్తాయని, తమకు ఉపాధి లభిస్తుందని ఆశించిన వారి ఆశలు నెరవేరకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

### ఆటోనగర్ స్థలంలో కంపచెట్లు !

ఆటోనగర్ నిర్మిస్తామని చెప్పిన స్థలంలో ప్రస్తుతం కంపచెట్లు దర్శనమిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. పది సంవత్సరాల క్రితం ఆటోనగర్ నిర్మిస్తామని ఇప్పటికీ ఆటోనగర్ కే దిక్కులేక పోతే. సమాధుల స్థలంలో యూ కాంప్లెక్స్ నిర్మాణం ఎవరి ప్రయోజనాల కోసం ఈ ప్రస్తావన ముందుకు తెస్తున్నారనే ప్రశ్నలు యువతలో వ్యక్తమవుతున్నాయి.

### అధ్యక్షుడికి తెలిసే జరిగిందా ? లేక..

షాపుల పేరుతో డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు నిజమైతే.. ఈ వ్యవహారం వక్ఫ్ బోర్డు అధ్యక్షుడికి తెలిసే జరిగిందా? లేక ఆయనకు తెలియకుండానే కొందరు వసూళ్లకు పాల్పడ్డారా ? అన్నది ఇప్పుడు మిస్టరీగా మారింది. వసూళ్లకు సంబంధించి పూర్తి వివరాలు, రసీదులు, ఖాతాల లెక్కలు బయటపెడితే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### మిస్టరీ వీడేదెప్పుడు ?

ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువత ప్రశ్నలకు వక్ఫ్ బోర్డు అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎవరి వద్ద ఎంత మొత్తం వసూలు చేశారు ? ఎంత మొత్తానికి రసీదులు ఇచ్చారు ? డబ్బులు ఏ ఖాతాలో జమయ్యాయి ? ఆటోనగర్ నిర్మాణానికి ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు ? షాపుల కేటాయింపు ఎప్పుడు? వంటి ప్రశ్నలకు అధికారులు స్పష్టత ఇవ్వాలని యువత కోరుతోంది.

**ఆటోనగర్ పేరుతో డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు నిజమా? నిజమైతే బాధ్యులు ఎవరు అనే విషయాలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని ముస్లిం యువకులు అభిప్రాయ పడుతున్నారు.**









నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగనూలు రోడ్డున కుడివైపునున్న వక్ఫ్ భూమిలో షాపులు నిర్మించి పట్టణానికి చెందిన యువతకు ఉపాధి కల్పిస్తామని వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు చెప్పడంతో ఉపాధి దొరుకుతుందని భావించి 2016 లో అడ్వాన్స్ గా కొంత డబ్బు కట్టాము. మేము ఇచ్చిన డబ్బులకు వారు మాకు ఇచ్చిన రసీదు లో ఉన్న రూపాయలకు కు సంబంధం లేకుండా ఉంది. అయినా షాపు కేటాయిస్తారనే ఆశతో ఏమి మాట్లాడలేకపోయాము. ఇప్పటికైనా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు స్పందించి ఆటోనగర్ నిర్మాణ పనులు పూర్తి చేసి మాకు షాప్ లు కేటాయించాలని కోరుతున్నాం.

**అశ్వక్ అహ్మద్ నాగర్ కర్నూల్**









నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున షాపులు నిర్మించి ముస్లిం యువతకు ఉపాధి కల్పిస్తామని 2016లో ప్రకటించడంతో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న మాకు ఇది ఒక వరంగా భావించి అప్పు చేసి అడ్వాన్సుగా నాగర్ కర్నూల్ వక్ఫ్ బోర్డు కార్యాలయంలో డబ్బులు చెల్లించాము. మేము చెల్లించిన డబ్బులకు వారు ఇచ్చిన రసీదుకు ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ. ప్రశ్నిస్తే షాపు రాదేమో అనే భయంతో ప్రశ్నించలేకపోయాం. కొంతకాలం తర్వాత 50 వేల రూపాయల రసీదు నాకు ఇచ్చి తిరిగి మళ్లీ ఇప్పించుకోవడం జరిగింది రెండున్నర సంవత్సరాలు గడిచిన నేటికీ 50వేల రసీదు మాత్రం నాకు ఇవ్వలేదు. డబ్బులు కట్టి ఏళ్ళు గడుస్తున్న ఇప్పటివరకు ఆటో నగర్ లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో పెద్ద మొత్తంలో కంపచెట్లు మొలిసాయి. డబ్బులు లేక ఉపాధి లేక ఎంతో ఇబ్బంది పడుతున్నాం. ఇప్పటికైనా ఆటోనగర్ పరులు పూర్తి చేసి పట్టణ యువతకు షాపు లు కేటాయించాలని ఆశిస్తున్నాం.

**గౌస్ పాషా నాగర్ కర్నూల్**

## చిలగడదుంపల్లో పోషకాలు

చిలగడదుంపను సాధారణంగా రుచికరమైన దుంపగా మాత్రమే చూస్తారు. కానీ ఇందులో విటమిన్ ఎ, బీటా కెరోటిన్, ఫైబర్, పొటాషియం, విటమిన్ సి వంటి పలు పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా నారింజ రంగులో ఉండే చిలగడ దుంపల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరానికి అవసరమైనప్పుడు విటమిన్ ఎ గా మారుతుంది. అందుకే చిలగడదుంపను ఆహారంలో భాగంగా చేర్చుకోవడం వల్ల కంటి ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, చర్మ ఆరోగ్యానికి ప్రయోజనం కలుగుతుంది. చిలగడదుంపలో ఉండే బీటా కెరోటిన్‌నే దాని అధిక విటమిన్ ఎ స్థాయికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మధ్యస్థ పరిమాణంలో ఉండే ఒక చిలగడదుంపలో సుమారు 961 మైక్రోగ్రాముల ఆర్ఏఈ విటమిన్ ఎ లభిస్తుంది. ఇది చాలా మంది పెద్దలకు రోజువారీగా అవసరమైన మొత్తాన్ని మించిపోయే స్థాయి. అయితే చిలగడదుంపలోని విటమిన్ ఎ నేరుగా లభించదు. ఇందులోని బీటా కెరోటిన్ శరీర అవసరాన్ని బట్టి విటమిన్ ఎగా మారుతుంది.



**రకాన్ని బట్టి మారే విటమిన్ ఎ..**
చిలగడదుంపల్లో ఉండే విటమిన్ ఎ పరిమాణం వాటి రకాన్ని బట్టి మారుతుంది. నారింజ రంగు చిలగడదుంపల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఊదా రంగు చిలగడదుంపల్లో ఆంథోసయానిన్లు ఎక్కువగా ఉంటాయి కానీ విటమిన్ ఎ పరిమాణం నారింజ రకంతో పోలిస్తే తక్కువగా ఉంటుంది. తెలుపు రంగు చిలగడదుంపల్లో కెరోటినాయిడ్ పిగ్మెంట్లు చాలా తక్కువగా ఉండటం వల్ల విటమిన్ ఎ కూడా తక్కువగా ఉంటుంది. చిలగడదుంపలోని విటమిన్ ఎ కంటి ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటుంది. సాధారణ చూపుతోపాటు రాత్రి సమయంలో చూపు సరిగా ఉండేందుకు విటమిన్ ఎ అవసరం. కంటి ముందు భాగాన్ని రక్షించే కార్నియాను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. రెటీనాలో కాంతిని గుర్తించడంలో సహాయపడే రోడోప్సిన్ అనే పదార్థం ఏర్పడటానికి విటమిన్ ఎ అవసరం. విటమిన్ ఎ లోపిస్తే రాత్రి చూపు తగ్గే అవకాశం ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి కూడా విటమిన్ ఎ అవసరం. ఇది సహజ, అనుకూల రోగనిరోధక వ్యవస్థల పనితీరులో కీలకపాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ లోపం ఉంటే శ్వాసకోశ, జీర్ణవ్యవస్థకు సంబంధించిన ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. అందువల్ల పోషకాహారంలో భాగంగా చిలగడదుంపను కూడా అప్పుడప్పుడు చేర్చుకోవచ్చు.

# ఖర్గేను అవమానించిన బీజేపీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్**

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం)**
అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను అవమానించిన బీజేపీ నాయకులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షుడి ఆదేశాల మేరకు డీసీసీ చీఫ్ కొత్త కాపు శివసేనా రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పిలుపుతో సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో సత్యాగ్రహాన్ని నిర్వహించారు. రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బీజేపీ నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు. కుల, మత రాజకీయాలకు పాల్పడుతూ దళితులను అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బీజేపీలోని దళిత నాయకులు, కార్యకర్తలను ఎదగనివ్వకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. మల్లికార్జున ఖర్గేను అవమానించిన ఘటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. బీజేపీ నాయకత్వం ఖర్గేకు బేషరతుగా క్షమాపణ చెప్పే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి కె.వెంకటేష్, కొత్తకోట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, కౌన్సిలర్ బోయేజ్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, బి.కృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్యా, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, పెద్దమందడి మండలాల అధ్యక్షులు వెంకటస్వామి, సుభాష్, స్వామి, రవి, స్వప్న, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు








## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితుల వేళ.. ఐటీ, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో అమ్మకాల కారణంగా సూచీలు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. దీంతో సెన్సెక్స్ వరుసగా రెండో సెషన్‌లో నష్టాలు చవిచూడగా.. నిఫ్టీ ఐదో రోజూ నష్టాల్లో ముగిసింది. ఇంట్రాడే కనిష్ఠాల నుంచి సూచీలు కోలుకోవడం ఊరటనిచ్చే అంశం. సెన్సెక్స్ ఉదయం 77,892.92 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,009.25) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా సూచీ నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో ఓ దశలో 77,453.75 వద్ద కనిష్ఠానికి పడిపోయిన సూచీ... చివరికి 281.09 పాయింట్ల పతనమై 77,728.16 వద్ద ముగిసింది. నిఫ్టీ 78.35 పాయింట్లు కోల్పోయి 24,287.65 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.61గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటాస్టీల్, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్, బీఈఎల్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, బజాజ్‌ఫైనాన్స్ షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. మిగతా కంపెనీల షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 89.54 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 4,394.13 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# దేశీయంగా ఓపో, వన్‌ప్లస్, రియల్‌మి తయారీ

**అంబర్ ఎంటర్ ప్రైజెస్ ఇండియా సీఈఓ జస్బీర్**

చైనా స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లయిన ఓపో, వన్‌ప్లస్, రియల్‌మి తయారీని దేశీయంగా 2027 మార్చి త్రైమాసికం నుంచి ప్రారంభిస్తామని ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల సంస్థ అంబర్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా తెలిపింది. ఆ తరవాత ఆర్థిక సంవత్సరంలో ఈ ఉత్పత్తిని రెట్టింపు చేయాలని భావిస్తున్నట్లు అంబర్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, సీఈఓ, పూర్తి కాల డైరెక్టర్ జస్బీర్ సింగ్ తెలిపారు. ఓపో గ్రూప్‌నకు చెందిన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ల ఉత్పత్తిని 2027-28లో 80 లక్షల యూనిట్లతో ప్రారంభించి, ఆ తదుపరి సంవత్సరంలో దాన్ని రెట్టింపు చేసి సుమారు 1.6 కోట్ల స్మార్ట్‌ఫోన్లకు పెంచాలని సంస్థ భావిస్తోందని పేర్కొన్నారు. 'మా గ్రూప్, ఓపో మొబైల్స్ ఇండియాతో తయారీ సహకార ఒప్పందం చేసుకుంది. తద్వారా మొబైల్ ఫోన్ల రంగంలోకి ప్రవేశించడానికి సిద్ధంగా ఉంది. ఈ ఒప్పందం పరిధిలోకి ఓపో, వన్‌ప్లస్, రియల్‌మి బ్రాండ్లు వస్తాయి. 2026-27 జనవరి-మార్చి త్రైమాసికం నాటికి ట్రయల్ ఉత్పత్తిని, 2027-28 ఏప్రిల్-జూన్ త్రైమాసికం నాటికి వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించే దిశగా ముందుకు సాగుతున్నామ'ని జస్బీర్ సింగ్ వెల్లడించారు. వివో, ఓపో బ్రాండ్లు చైనాకు చెందిన బీబీకే ఎలక్ట్రానిక్స్‌వే. అయితే స్వతంత్రం గా కార్యకలాపాలు సాగిస్తుంటాయి. ప్రస్తుతం నొయిడాలోని వివో ప్లాంట్లలోనే ఓపో ఫోన్లు తయారవుతున్నాయి.వివో కూడా భారత్‌లోని తన ప్లాంటును, డిక్సన్ టెక్నాలజీస్‌తో కలిసి ఏర్పాటుచేస్తున్న సంయుక్త సంస్థకు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తోంది. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం.. 2026 ఏప్రిల్-జూన్‌లో దేశీయ స్మార్ట్‌ఫోన్ విపణిలో వివోకు 17.8%, శామ్‌సంగ్‌కు 17.6%, ఓపోకు 13.6% వాటాలు లభించాయి.వివో, ఓపో గ్రూప్‌ల్లోనే ఐక్యూ, రియల్‌మి, వన్‌ప్లస్ బ్రాండ్లున్నాయి. వీటన్నింటికి కలిసి మన స్మార్ట్‌ఫోన్ విపణిలో 45.6% వరకు వాటా ఉంది.




# ఎయిర్ లైన్స్ సంస్థలకు సుప్రీంకోర్టు హెచ్చరిక

పీక్ ట్రావెల్ సీజన్ లో విమాన ఛార్జీలను ఆయా సంస్థలు ఇష్టారాజ్యంగా పెంచడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలను పాటించడంలో విమానయాన సంస్థలు ఫెయిల్ అయితే.. కఠిన చర్యల్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ప్రైవేట్ ఎయిర్ లైన్స్ యథేచ్ఛగా టికెట్ ధరలను పెంచుతున్నాయని దాఖలైన పిటిషన్ ను విచారించిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం.. విమానయాన సంస్థలు నిబంధనలకు కట్టుబడి లేకపోతే.. వారి సర్వీసుల్ని నిలిపివేసేందుకు కూడా వెనుకాడమని వ్యాఖ్యానించింది. పండుగలు, ఇతర సెలవుల సమయంలో ప్రైవేట్ సంస్థలు విపరీతంగా ఛార్జీలు పెంచి వసూలు చేస్తున్నాయని, ప్రభుత్వ అధికారిక మెమోరాండం కూడా అమలు కావడం లేదని సామాజిక కార్యకర్త ఎస్.లక్ష్మీ నారాయణన్ తమ పిటిషన్లో పేర్కొన్నారు. విమాన ఛార్జీల నియంత్రణకు స్పష్టమైన నిబంధనలు రూపొందించే ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, కేంద్రప్రభుత్వం తరఫున హాజరైన అడిషినల్ సొలిసిటర్ జనరల్ అనిల్ కౌశిక్ సుప్రీంకోర్టుకు వెల్లడించారు.






## సైబర్ దాడులపై సెబీ అలర్ట్

స్టాక్ మార్కెట్లలో సైబర్ దాడులను అడ్డుకోవడంతో పాటు హెచ్చరికల వ్యవస్థను మరింత వేగవంతం చేయడానికి మార్కెట్ నియంత్రణ సంస్థ 'సెబీ' సోమవారం రెండు కొత్త డిజిటల్ పోర్టల్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. సైబర్ సెక్యూరిటీ సంఘటనల రిపోర్టింగ్‌ను గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతం చేస్తూ, 'ఇన్సిడెంట్ రిపోర్టింగ్ పోర్టల్'ను, సమాచారం, విధానపరమైన హెచ్చరికలను షేర్ చేయడానికి 'సైబర్ సురక్షా పోర్టల్'ను సెబీ ప్రారంభించింది. సెబీ సైబర్ డిఫెన్స్ సింపోజియంలో ఛైర్మన్ తుహిన్ కాంత పాండే మాట్లాడుతూ, కేవలం ఒకే సంస్థ భద్రతపై కాకుండా మొత్తం మార్కెట్ వ్యవస్థ సురక్షితంగా ఉందో లేదో చూడటమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. థర్డ్-పార్టీ వెండర్లు, టెక్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా సైబర్ ప్రమాదాలు ఇతర సంస్థలకు వ్యాపించే అవకాశం ఉన్నందున, నియంత్రణ నిబంధనల పాటించే కంపెనీలుగానే కాకుండా నిరంతరం రిస్క్‌ను పర్యవేక్షించే వైపు కంపెనీలు మారాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత వల్ల సైబర్ దాడులతో పాటు వాటిని అడ్డుకునే రక్షణ చర్యలు కూడా వేగవంతమయ్యాయని సెబీ తెలిపింది. సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కాన్ఫిగరేషన్లలో ఉన్న బలహీనతలను నిరంతరం గుర్తిస్తూ వాటిని సరిదిద్దే వ్యవస్థను సంస్థలు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేసింది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- పాత్రికేయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 17 (నినాదం) :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం చేయడం తగదని ఫెడరేషన్ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. రాష్ట్రంలోని అన్ని కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. అదేవిధంగా ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) ఆధారిత న్యూస్ ఛానళ్లకు కూడా అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేబుల్ ఛానళ్లకు జిల్లాస్థాయిలో నాలుగు, రాష్ట్రస్థాయిలో 12 అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ప్రభుత్వం చట్టపరమైన మార్గాలను పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు. విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను కూడా ఈ పథకంలో పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గుర్తించి ప్రత్యేకంగా సహాయ, సంక్షేమ చర్యలు అందించాలని కోరారు. అక్రెడిటేషన్ కార్డులు మంజూరవుతున్నప్పటికీ జర్నలిస్టులకు హెల్త్ కార్డుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురువతున్నాయని ఫెడరేషన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్న, మధ్యతరహా పత్రికలకు గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ప్రకటనల బిల్లులను వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. చిన్న, మధ్యతరహా పత్రికలను ప్రభుత్వ ప్రకటనల ఎంపానెల్‌మెంట్‌లో చేర్చి వాటి మనుగడకు సహకరించాలని కోరారు. సీనియర్, రిటైర్డ్ జర్నలిస్టుల కోసం ప్రత్యేక పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని ఫెడరేషన్ కోరింది. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జర్నలిస్టులందరికీ ఉచిత జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్ట్ మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి రూ. 10 లక్షల బీమా పరిహారం అందించే విధంగా పథకాన్ని అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎస్. రవికుమార్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌ను కొనసాగించాలి



**కొడంగల్, ఆగష్టు,17(నినాదం):** కోర్టు సాకుతో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలను నిలిపివేయకుండా నిరంతరంగా కొనసాగించాలని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సోమవారం బొంరాస్ పేట్ మండల కేంద్రంలో లోని ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను నిలిపివేస్తే సహించేది లేదన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ ల పేరిట ఆసరాగా నిలిచారని, కేసీఆర్ పై కక్ష్య తో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లను తొలగించేందుకు,ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టులలో కేసులు వేయించి, కోర్టు స్టే కారణం చూపుతూ, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లను ఆపేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు. ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు పరిశీలించి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ఇస్తానన్న తులం బంగారం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కోట్ల యాదగిరి, శేరినారాయణ రెడ్డి,నెహ్రూ నాయక్,రవిగౌడ్, మాసాని వెంకటయ్య,శ్యామలయ్య గౌడ్, శ్రావణ్ గౌడ్, సలాం,సలీం, అనంత్ గౌడ్,బాల్ రెడ్డి, యు.కృష్ణ,సర్పంచ్ లు సుదర్శన్ రెడ్డి, హీరునాయక్, బాలునాయక్, మల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

**సన్నవడ్ల బోనస్ ఇవ్వండి**

యాసంగి పంటకు సంబంధించిన సన్నవడ్ల బోనస్ డబ్బులు ఇప్పటివరకూ రైతులకు అందలేదని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు రైతుల పక్షాన ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. యాసంగి వడ్లు అమ్ముకుని మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమకాలేదని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బోనస్ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## దేశ ఆర్థిక భద్రత చర్చలకోసం కాలెపల్లి జయప్రకాష్‌కు ఆహ్వానం



**వికారాబాద్, ఆగష్టు 17(నినాదం ):** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కంకల్ గ్రామానికి చెందిన కాలె పల్లి జయప్రకాశ్ దేశ ఆర్థిక రంగానికి దిశానిర్దేశం చేసే కీలక వేదికపై నిలవడ పరిగి ప్రాంతానికి గర్వకారణం. హైదరాబాద్‌లోని చారిత్రాత్మక నిజాం కాలేజ్ పూర్వ విద్యార్థుల్లో ప్రతిభావంతులైన ఐదుగురు విద్యార్థులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ తో ప్రత్యేక సమావేశం కోసం ఎంపిక చేశారు. అందులో పరిగి నియోజకవర్గ వాసి జయప్రకాశ్ స్థానం సంపాదించడం విశేషం. ఈ నేపథ్యంలో ఈనెల 16 న ఆదివారం సాయంత్రం 6 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో, దేశ జీడీపీ (జీడీపీ ) వృద్ధి రేటు పతనం కాకుండా అడ్డుకోవడానికి మరియు ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై తీవ్రస్థాయిలో చర్చలు జరిగాయి. నిజాం కాలేజ్ ప్రొఫెసర్ షాహిద్ మార్గదర్శకత్వంలో దేశ జీడీపీ పతనం కాకుండా ఉండటానికి మరియు ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి జయప్రకాశ్ బృందం ప్రత్యేక పరిశోధనలు చేసింది. దేశ సేవలో మన దేశ ఆర్థిక భవిష్యత్తును పరిరక్షించడం కోసం జీడీపీ పడిపోకుండా కాపాడటానికి అవసరమైతే మా ప్రాణాలను కూడా అర్పించి నిపుణులైన సలహాలను అందజేస్తామని ఈ సందర్భంగా జయప్రకాశ్ భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. పీజీ విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు. దేశ ఆర్థిక వ్యూహ రచనలో పీజీ పరిశోధక విద్యార్థుల భాగస్వామ్యాన్ని గుర్తించి, ఈ ఉన్నత స్థాయి సమావేశానికి తమను ఆహ్వానించినందుకు కేంద్ర మంత్రికి, అలాగే పూర్తి సహకారం అందించిన అధ్యాపక బృందానికి పీజీ విద్యార్థుల తరపున జయప్రకాశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి, దేశ ఆర్థిక భవిష్యత్తును మరియు జీడీపీ వృద్ధిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ఆర్థిక మంత్రితో నేరుగా సమావేశమై సలహాలు ఇచ్చే స్థాయికి ఎదిగిన కాలెపల్లి జయప్రకాశ్ కృషి పరిగి తో పాటు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణంగా నిలిచిందని పలువురు ప్రశంశించారు.

## షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలి

### ఎమ్మెల్యే కె.పి వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయం వద్ద కల్యాణలక్ష్మి షాదీముబారక్ సంక్షేమ పథకాన్ని వెంటనే అమలు చేయాలని ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ నియోజకవర్గానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య లతో కలిసి పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకానికి చట్టభద్రత లేదని పిటిషన్ వేస్తే దానిని తిప్పకొట్టే విధంగా ప్రభుత్వ లాయర్లతో అప్పీల్ చేయలేకపోతున్నారని విమర్శించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వడంలో ఈప్రభుత్వం అన్ని విధాలుగా ఫెయిల్ అయిందన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతి పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్చెరు, ఆగస్టు 17 (నినాదం):** పటాన్చెరు పట్టణానికి చెందిన సీసాల రాజు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న పటాన్చెరు--తిరుపతి పాదయాత్రను సోమవారం ఉదయం పట్టణంలోని మహంకాళి దేవాలయం వద్ద పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో వరుసగా 22 సంవత్సరాలుగా తిరుపతికి పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక విశ్వాసంతో చేపడుతున్న ఈ పాదయాత్ర విజయవంతంగా సాగాలని, యాత్రికులందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం కిష్టారెడ్డిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాణిక్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుపతి పాదయాత్రను కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారు సురక్షితంగా తిరుపతి చేరుకుని స్వామివారిని దర్శించుకోవాలని ఆకాంక్షించారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నిలిపివేతపై బీఆర్ఎస్ నిరసన



**కూకట్‌పల్లి, ఆగస్టు 17 (నినాదం) :** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం... నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేస్తూ, లబ్ధిదారులకు చెక్కులు కూడా అందకుండా చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థ ధ్వజమెత్తారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచన మేరకు, కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం కేపీహెచ్‌బీ డివిజన్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లా డుతూ... ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలి చేందుకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఎంతోమందికి అందించారని గుర్తుచేశారు. కానీ, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని అబద్ధపు హామీలిచ్చి ఆడబిడ్డలను మోసం చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా, ఉన్న పథకానికే ఎసరు పెట్టి ఇప్పటికే రావాల్సిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా అందించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ప్రభుత్వ స్థలాలు అమ్ముతూ, మరోపక్క పింఛన్లలో కోతలు విధిస్తూ సాగిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక పరిపాలనకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శిరీష బాబురావు, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీ రాజేష్ రాయ్, వెంకటేష్ చౌదరి, పాతూరు గోపి, సాయి శ్రీనివాస్, పవన్, ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాంబాబు నాయుడు, తులసీ రెడ్డి, వలవల నాయుడు, మాతంగి మల్లేష్, మహిళా నాయకులు భారతి, లత, రమాదేవి, బేగం, పద్మ, హేమ, మణి, ఇందిరా, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో ముసాయిదా ఓటరు జాబితా విడుదల

### సెప్టెంబర్ 16 వరకు దరఖాస్తులకు అవకాశం



**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 17 (నినాదం) :** రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ముసాయిదా ఓటరు జాబితాను జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పారదర్శకమైన, తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా ఈ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ముసాయిదా జాబితాలో పేరు లేని వారు, వివరాల్లో తప్పులు ఉన్నవారు లేదా మార్పులు, చేర్పులు కోరుకునే వారు సెప్టెంబర్ 16, 2026 లోపు సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తుది ఓటరు జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. జిల్లాలో మొత్తం 24,12,652 మంది ఓటర్లు తాజా ముసాయిదా జాబితా ప్రకారం జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 24,12,652 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. పురుషులు 12,12,381,మహిళలు 12,00,062,థర్డ్ జెండర్ 209 ఓటర్లు ఉన్నారన్నారు. నియోజకవర్గాల వారీగా శేరిలింగంపల్లి 4,43,544, రాజేంద్రనగర్ 3,88,278, మహేశ్వరం 3,39,306, ఎల్.బి. నగర్ 3,37,919, ఇబ్రహీంపట్నం 2,59,317, చేవెళ్ల 2,18,274, కల్వకుర్తి 2,16,890, షాద్‌నగర్ 2,09,124 ఓట్లు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో అత్యధికంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 4,43,544 మంది ఓటర్లు ఉండగా, తక్కువగా షాద్‌నగర్ నియోజకవర్గంలో 2,09,124 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సింహపురి కాలనీలో ఘనంగా ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని సింహపురి కాలనీలో నిర్వహించిన ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా సాగింది. టోర్నమెంట్‌లో బాగంగా నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌కు నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన విజేత జట్టుకు కొలన్ రాజశేఖర్ రెడ్డి ట్రోఫీని అందజేసి, క్రీడాకారులను అభినందించారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడంతో ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు క్రమశిక్షణ, ఐక్యత, క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవచ్చన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను ప్రోత్సహించాలని ఆకాంక్షించారు.

## సైబర్ అవగాహనలో ప్రతిభచాటిన గీతం విద్యార్థులు

- 'సురక్షా కా తిరంగా' కార్యక్రమంలో ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున చేతుల మీదుగా పురస్కారం



**పటాన్చెరు, ఆగస్టు 17 (నినాదం):** ఆన్ లైన్ సైబర్ నేరాలను నిరోధించేలా నిర్వహించిన రాష్ట్ర స్థాయి షార్ట్ వీడియో, రీల్ పోటీలో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు అగ్రస్థానం సాధించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ) తన స్పార్క్ (అవగాహన, బాధ్యతాయుతమైన సైబర్ స్పేస్ కోసం విద్యార్థి కార్యక్రమం)లో భాగంగా 'సురక్షా కా తిరంగా: అప్రమత్తంగా ఉండండి, క్షుణ్ణంగా తెలుసుకోండి, సైబర్ సురక్షితంగా ఉండండి' పేరిట బంజారాహిల్స్ లోని ఇంటిగ్రెటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ఈ పోటీలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున, తెలంగాణ పోలీసు డైరెక్టర్ జనరల్ సి.వి. ఆనంద్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, హైదరాబాదులో పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ సహా పలువురు ప్రముఖులు, సీనియర్ పోలీసు అధికారులు హాజరయ్యారు. మోసాల నుంచి స్వేచ్ఛ' అనే ఇతివృత్తంతో స్వాతంత్ర్య దినోత్సవ సైబర్ అవగాహన ప్రచారంలో భాగంగా, విద్యార్థులు, ప్రజలు సురక్షితమైన డిజిటల్ పద్ధతులను అవలంబించేలా, సైబర్ బెదిరింపుల పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రోత్సహించడానికి, ఆన్ లైన్ మోసాలను నివారించడంపై అవగాహన కల్పించడానికి టీజీసీఎస్బీ రాష్ట్ర వ్యాప్తంగా ఒక లఘు వీడియో, రీల్ పోటీని నిర్వహించింది. హైదరాబాదు ప్రాంగణంలోని గీతం స్పార్క్ క్లబ్ ఈ రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని, తమ ప్రభావవంతమైన సృజనాత్మక ప్రదర్శనకు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. సైబర్ భద్రతను, బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తనను ప్రోత్సహించడంలో వారు చేసిన కృషికి గుర్తింపుగా, ఈ కార్యక్రమంలో గీతం విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. సైబర్ అవగాహన ప్రచారానికి విద్యార్థులు చేస్తున్న కృషికి మద్దతునిచ్చిన సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాలరెడ్డి సహకారంతో గీతం జట్టు ఈ పోటీలలో పాల్గొంది. సురక్షితమైన, మరింత బాధ్యతాయుతమైన డిజిటల్ వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంతో చేపట్టిన ఈ పోటీలలో విద్యార్థులు చూపిన సృజనాత్మకత, అవగాహన, చురుకైన భాగస్వామ్యానికి గీతం నాయకత్వం వారిని అభినందించింది. ఈ విజయం, గొప్ప సామాజిక చైతన్యం కల్పించడం కోసం తమ జ్ఞానాన్ని, ప్రతిభను వినియోగించడంలో గీతం విద్యార్థులకున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ లోని కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. శశివర్ధన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ గుర్తింపు గీతంకు గర్వకారణమే గాక, సైబర్ అవగాహన, బాధ్యతాయుతమైన సాంకేతిక వినియోగం, సామాజిక ప్రాముఖ్యత గల కార్యక్రమాలలో విద్యార్థుల భాగస్వామ్యంపై విశ్వవిద్యాలయం నిరంతరం చూపుతున్న ప్రాధాన్యతను ఇది నొక్కి చెబుతుంది.

## క్రీడాసామాగ్రి అందించిన పూర్వ విద్యార్థులు



**కొడంగల్, ఆగష్టు 17(నినాదం):** దౌల్తాబాద్ మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలోని పూర్వ విద్యార్థులు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడాసామాగ్రి అందజేశారు. ప్రతి చిన్నారి క్రీడల్లో పాల్గొని,క్రీడల్లో మెలుకువ పొందాలన్నారు. క్రీడలు ఆరోగ్యాన్ని,ఆత్మవిశ్వాసాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు తమ వంతుగా క్రీడా సామాగ్రిని అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, నర్సింహులు, హన్మంతు, అనిల్, రఘునందన్, విష్ణు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ లు అభినందించారు.

## అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట బ్యూరో,ఆగష్టు 17(నినాదం):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో జిల్లాలో సోమవారం రోజున సిద్ధిపేట శిశు గృహాలో ఉన్న 4 గురు పిల్లలను కేరళ, కర్ణాటక, తెలంగాణ,రాష్ట్రలకు చెందిన దంపతులకు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా అధికారికంగా దత్తతను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలన్నారు. తనకు ఇష్టమైన రంగంలో ప్రోత్సహం కల్పించాలని సూచించారు. పిల్లలకు బంగారు భవిషత్ కు బాట వేసే పూర్తి బాధ్యత తల్లి దండ్రులదని అన్నారు. జిల్లాలోని పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకోవాలనుకుంటే సిద్ధిపేటలో గల శిశు గృహ/జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని తద్వారా ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద , జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము మరియు శిశు గృహ మేనేజర్ రాజు, సామాజిక కార్యకర్త వరాజారాం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తే సహించేది లేదు

- నార్సింగి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి
- తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**రాజేంద్రనగర్,ఆగస్టు 17 (నినాదం):** రాష్ట్రంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కీలక సంక్షేమ పథకాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని నార్సింగి సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కే. విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గండిపేట్ తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి, బండ్లగూడ బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగరాజ్ ల నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు గండిపేట్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే సాయం అందించాలి. నాయకులు మాట్లాడుతూ... అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ప్రయోజనాలను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గండిపేట్ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. "పేద వర్గాలకు ఆసరాగా నిలిచే సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదు. అర్హులైన లబ్ధిదారులందరికీ వెంటనే ఫలాలు అందేలా చూడాలి. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు ముక్తార్, మాజీ సర్పంచ్ ఉప్పల్ ముత్యాలు, సీనియర్ నాయకులు రవి యాదవ్, వెంకటేష్, రాములు, శాంతి నాయక్, శ్రీనివాస్, జైసింహ, మహిళా అధ్యక్షురాలు నిసా బేగం, మల్లేష్, వార్డు మెంబర్ గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, పెద్దపులి కిషన్, శ్రీకాంత్ రెడ్డి, వాసు, ఫరీదా బేగం, సీమా బేగం, క్షేమమా బేగం, సల్మా బేగం, రజనీకాంత్, అరుణ, రేణుక, కవిత తదితరులు పాల్గొన్నారు.

## నాలా అభివృద్ధి పనుల్లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి ఆగస్టు 17 (నినాదం) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు, సోమవారం వసుంధర అపార్ట్‌మెంట్ వద్ద నాలాను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా నాలా అభివృద్ధి పనుల వల్ల స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. వారి విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. స్థానికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటూ నాలా అభివృద్ధి పనులు చేపడతామని వారికి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం పట్ల ప్రగతి నగర్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ,ఆగస్టు17 (నినాదం):** ప్రజావాణి వినతుల పరిష్కారానికి అధికారులు హనుమకొండ జిల్లా కలెక్టర్ వాజ్పాయ్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజావాణి వచ్చిన వినతులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా అధికారులను ప్రజలు అందించిన వినతులపై పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతుల పరిష్కార చర్యలపై వర్చువల్ విధానంలో తహసిల్దార్లతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సజావుగా నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టి పెండింగ్ లో ఉండకుండా చూడాలన్నారు. అధికారులు హాస్టల్స్ లో మౌలిక వసతులు పరిశీలించి సంబంధిత వివరాల నివేదికను అందజేయాలన్నారు. హాస్టల్స్ లో వసతుల కల్పనకు అంచనా వేసి ఇంజనీరింగ్ అధికారులకు పంపించాలన్నారు. హాస్టల్స్ లో పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇన్చార్జి అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) శేషాద్రి, డిఆర్ఓ శ్రీనివాస్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, డిఆర్డిఓ మేన శ్రీను, సీపీఓసత్యనారాయణ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు



**హనుమకొండ,ఆగస్టు17 (నినాదం):** వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఇటీవల ఎన్నికైన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను సీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నోడల్ అధికారి, అదనపు డీసీపీ ప్రభాకర్‌రావు, వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులను పోలీస్ కమిషనర్‌కు పరిచయం చేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా కె. కరుణాకర్, ఉపాధ్యక్షులుగా బి. సతీష్, బి. శరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇ. వీరభద్రరావు, సంయుక్త కార్యదర్శిగా టి. నరేష్, కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎస్. ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా బి. నరేష్, కార్యనిర్వాహక సభ్యులుగా ఎం. తులసి, సి. హెచ్. మహేందర్ యాదవ్, ఏ. రమేష్, ఎన్. ప్రవీణ్, ఎం. డి. తాజుద్దీన్, పి. సర్వేశ్ ఉన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులకు ముందుగా అభినందనలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సమస్యలపై తక్షణమే స్పందించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పోలీస్ అధికారుల సంఘం సిబ్బందికి అండగా నిలుస్తూ, స్ఫూర్తిదాయకంగా పనిచేయాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి, అదనపు డీసీపీ ప్రభాకర్‌రావు, ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు అదనపు డీసీపీ శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, సదయ్యతో పాటు నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
### ఎంపీడీవో సుష్మకు వినతిపత్రం
### అందజేసిన పంచాయతీ కార్మికులు



**కోదాడ,ఆగస్టు 17(నినాదం):** గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుష్మకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని, రెండో పీఆర్సీ వర్తింపజేయాలని కోరారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేసి, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లు నమోదు చేయడంతోపాటు, వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా ఖాతాల్లో జమ చేయాలని కోరారు. వయసు పైబడిన, అనారోగ్యంతో ఉన్న, మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని, మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు రూ. 30 వేల సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరారు. వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు పంపి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో సుష్మ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుండు సురేష్, ఇరుగు సత్యనారాయణ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి.. షాదీ ముబారక్‌ను కొనసాగించాలి

- ఎన్నికల హామీల మేరకు తులం బంగారం ఇవ్వాలి
- హామీలు అమలు చేయకుండా మాయమాటలతో తప్పించుకోలేరు
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



**భూపాలపల్లి ఆగస్టు 17( నినాదం):** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని నిలిపి వేయడాన్ని నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బి ఆర్ఎస్ శ్రేణులు సోమవారం భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించాయి. బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆందోళనలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఉద్దేశంతో కెసిఆర్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పదేళ్లపాటు అమలు చేసిందన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం కోర్టులో సరైన వాదనలు వినిపించలేకపోవడంతో పథకంపై ఆంక్షలు వచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. పథకాన్ని యధావిధిగా కొనసాగించడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**రూ. 2.500 హామీ ఏమైంది?**

మహిళలకు నెలకు రూ. 2500 ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని గండ్ర డిమాండ్ చేశారు. రైతులకు ఎకరాకు రూ. 15 వేల ఆర్థిక సాయం, రైతు బీమా వంటి హామీలను కూడా అమలు చేయాలన్నారు. రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు.

**హామీలు అమలు చేయండి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వాన్ని విమర్శించడానికి సమయం కేటాయించకుండా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపై దృష్టి సారించాలని గండ్ర సూచించారు. తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని గుర్తించాలని అన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతులకు సాగునీరు, ఎరువులు అందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాటలతో, ఎదురు దాడులతో ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి తప్పించి కోలేరని గండ్ర హెచ్చరించారు. ఇప్పటికైనా వాస్తవాలకు దగ్గరగా పాలన సాగిస్తూ ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మహిళా విభాగం, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులకు పరామర్శ



- సంఘీభావం తెలిపిన ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్, భూపాల్ రెడ్డి, భగత్

**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 17( నినాదం ):** నల్లగొండలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో తీవ్ర అక్రమాలకు పాల్పడి, డబ్బులు తీసుకొని అనర్హులను జాబితాలో చేర్చిఅర్హులకు తీవ్ర అన్యాయం చేసిన విషయమై.. సిపిఎం నాయకులు గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే... సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు సలీం, సత్తయ్య తదితరులను పోలీసులు పోలీస్ స్టేషన్ తరలించి అక్రమంగా నిర్బంధించిన విషయము పరామర్శిం చారు. ఆర్ఎస్ఎస్పి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పేదలకు న్యాయం చేయమని వచ్చిన నాయకులను అక్రమంగా నిర్బంధించటమేటని వీలైతే ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకునేది పోయి వారి తరపున ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులను అరెస్టు చేయడం శోచనీయమని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీకు ఆస్తులు బాగా కూడా పెట్టుకుని ఉన్నారు. ఈ పేదవాళ్ల ఇల్లే మీకు కావాల్సి వచ్చిందా అని ప్రశ్నించారు. అక్రమాలు జరగకుండా సక్రమంగా పంపిణీ చేస్తే ఆందోళన చేయాల్సిన అవసరం ఉండేది కాదు కదా అని పోలీసులను ఉద్దేశించి అన్నారు. ఇప్పటికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సమగ్ర విచారణ జరిపించి అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రైకార్ మాజీ చైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్ రెడ్డి బాణావత్ దీప్లా, దండంపెల్లి సత్తయ్య రంజిత్ అల్లి శివశంకర్ నర్రా నిర్మల తదితరులు వెంట ఉన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ రద్దుకు కాంగ్రెస్ కుట్ర..

- నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ధర్నా
- ఆర్డీఓ రమణారెడ్డికి వినతిపత్రం అందజేత



**మిర్యాలగూడ ఆగస్టు 17 (నినాదం ):** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంప్రయత్నిస్తుందని అందుకు నిరసిస్తూ సోమవారంమిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్ ఖాన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు నాయకులు, శ్రేణులు ధర్నా చేశారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగానిలిచాయన్నారు. అనంతరం ఆర్డీవో ఎస్ రమణారెడ్డి కలిసి వినతిపత్రం అందజేసి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని ఎలాంటి జాప్యం లేకుండా అందించాలన్నారు. ఒంటరి మహిళ పెన్షన్‌కు దరఖాస్తు చేసుకునే మహిళలకు ఎమ్మార్వో కార్యాలయం ద్వారా అవసరమైన ధృవీకరణ పత్రాలను సులభంగా జారీ చేయాలని, అర్హత కలిగిన మహిళలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం బి ఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. తదుపరి నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కు గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని సమర్పించామని ఇలియాస్ ఖాన్ పేర్కొన్నారు. ఈ నరకంలో కౌన్సిలర్లు ఎర్రమళ్ళ దినేష్, దీపిక విజయ్, జానకమ్మ దుర్గాప్రసాద్, లావుడి అరుణ సుధాకర్, సందేశ్ రజిని అంజన్ రాజు, మర్రి అంజిబాబు, తిరుమలగిరి వజ్రం, వడ్డేపల్లి శ్రీనివాస్, జన్నపాల సునీత కిరణ్, నాయకులు జి. డి. ఆర్ జానీ, వార్డు ఇంచార్జ్ లు గయాస్, భూక్య రాంబాబు, రమావత్ భీమ్లా నాయక్, ఐల వెంకన్న గౌడ్, కందగట్ల అశోక్, పందిరి వేణు, 29వ వార్డు ఇంచార్జ్ షేక్ మస్తాన్, షేక్ ఖలీల్, గౌటే కనకయ్య, దుర్గయ్య, ఆలీం, కడియం సైదులు, రాజనబోయిన గోపి యాదవ్ ఉన్నారు.

## పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని
# ఆర్డీఓకు వినతి
### కౌన్సిలర్ అశోక్ నాయక్



**మిర్యాలగూడ ఆగస్టు 17 (నినాదం ):** మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ 6 వ వార్డులో లబ్ధిదారులకుపట్టాలను, పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ 6వ వార్డ్ కౌన్సిలర్ ఆడోత్ అశోక్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి సోమవారం కాలనీ వాసులతో కలిసి ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అశోక్ నాయక్ మాట్లాడుతూ 6 వ వార్డు లో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు పట్టా లు ఇప్పించాలని కోరారు. గతంలో హౌసింగ్ శాఖ అధికారులు కొన్ని పట్టాలను లబ్ధిదారుల నుంచి తీసుకోవడం జరిగిందని, దీనిపై పూర్తి విచారణ చేసి ఒరిజినల్ పట్టాలను నిజమైన లబ్ధిదాలకు ఇవ్వాలని కోరారు. 15 సంవత్సరాలుగా ఇందిరమ్మ కాలనీ పరిధిలో నివాసం ఉంటున్న వారిని విచారణ చేసి పొజిషన్ సర్టిఫికెట్, మున్సిపల్ కార్యాలయం నుండి డోర్ నెంబర్ ఇప్పించాలని, ఆర్డీవో కు ఇచ్చిన వినతి పత్రంలో కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఆయన వెంట నాగు నాయక్, కొమ్ముకోటి సైదులు, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, వెంకటకృష్ణ, తదితరులున్నారు.

# నల్లగొండలో బీఆర్ఎస్ ధర్నా

- కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్



**నల్లగొండ ప్రతి ఆగస్టు 17 (నినాదం ):** కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నల్లగొండ కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా మాజీ ఎమ్మెల్యేలు శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ( ఆర్. ఎస్.పి ) ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.? ధర్నా అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించడానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు తొలుత అడ్డుకున్నారు. జెసి మెమోరాండం స్వీకరించడానికి రాగా నాయకులు నిరాకరించారు. పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చివరకు ఎట్టకేలకు గ్రీవెన్స్ సెల్ ద్వారా కలెక్టర్ వద్దకు అనుమతించడంతో.. నేతలు నేరుగా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.? అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ తదితరులు కలెక్టర్‌తో సమావేశమై నల్లగొండ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో పెద్దఎత్తున డబ్బులు చేతులు మారాయని, అనర్హులకు ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయడానికి కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ పథకాలపై కోర్టులో కేసు ఉన్న విషయం ప్రభుత్వానికి తెలిసినప్పటికీ, కావాలనే సరైన వాదనలు వినిపించకుండా కోర్టులో వ్యతిరేక తీర్పు వచ్చే విధంగా ప్రవర్తించారని విమర్శించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఉన్నప్పటికీ, బీసీ సంక్షేమ పథకాలను నీరుగార్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రామచంద్రు నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, నగర/మండల పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, దేప వెంకట్ రెడ్డి, ఐతగోని యాదయ్య, రావుల శ్రీనివాస రెడ్డి, కార్పొరేటర్లు పెటిక యాదయ్య, పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్, కుందూరు ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్, దండంపల్లి సత్తయ్య, కందుల లక్ష్మయ్య, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, రంజిత్, వజ్జే శ్రీనివాస్, జహంగీర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
### నోడల్ అధికారి శేషగిరి శర్మ



**మిర్యాలగూడ ఆగస్టు 17 (నినాదం):** అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నోడల్ అధికారి, ఎంపీడీవోఎం శేషగిరి శర్మ కోరారు. సోమవారం మిర్యాలగూడ మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకుజరిగింది. ప్రజావాణి లో రెవెన్యూ శాఖకు రెండు, వ్యవసాయ శాఖకు ఒకటి, గృహ నిర్మాణ శాఖకు ఒకటి, పోలీస్ శాఖకు ఒకటి, మొత్తం ఐదు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తదుపరి సంబంధిత శాఖ అధికారులకు స్వీకరించిన దరఖాస్తులను వెంటనే నోడల్ అధికారి ఆయా శాఖల వారికి అందజేసి సాధ్యమైనంత త్వరగా స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారం చేసి సంబంధిత దరఖాస్తుదారులకు తెలియజేయాలని కోరారు. విధంగా సమస్య పరిష్కారమును ప్రజావాణి పోర్టల్ లో ఆన్ లైన్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తహసిల్దార్ పి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి, మండల స్పెషల్ అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, మండల పంచాయతీ అధికారిమాతంగి రమేష్, మండల వ్యవసాయ అధికారి రుషేంద్రమణి, స్వప్న, జ్ఞానేశ్వర్ ప్రసాద్ పశుసంవర్ధక శాఖ అధికారులు, సమీనా, కిషోర్ మత్స్యశాఖ అధికారులు, మండల విద్యాధికారి ధర్మానాయక్ , ఆలగడప పిహెచ్సి డాక్టర్ డాక్టర్ మొయిద్, వేణు సిడిపిఓ, సావిత్రి, నరేష్, రాములు, సైదులు, వాసీం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, నాగులు, శశి హౌసింగ్ శాఖ ఏఈలు, మణిదీప్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, రాంబాబు ఆర్ అండ్ బి ఏఈ, మానస ఇరిగేషన్ ఏఈ, నాగరాజు అటవీశాఖ అధికారి, అమర్ సింగ్ ఎలక్ట్రిసిటీ ఏఈ, ఏపిఎం ఐకెపి నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం
### మహిళ అరెస్ట్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 17 (నినాదం):** ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన ఘటనలో భూపాలపల్లి జిల్లా సీసీఎస్ పోలీసులు ఓ మహిళను అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో సీసీఎస్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. ఈ వ్యవహారంలో మొగుళ్లపల్లి మండలానికి చెందిన తూర్పాటి సమ్మక్కను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యంతో పాటు నిందితురాలిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, రవాణా చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## న్యాయ అవగాహన సదస్సులు : మొబైల్ వ్యాన్ ద్వారా విస్తృత ప్రచారం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 17 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ద్వారా జంగేడు, ఖాసీంపల్లి గ్రామాల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కోర్టు కేసుల్లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్న వారు, న్యాయం పొందలేని నిస్సహాయులు, ప్రామిసరీ నోట్ వివాదాలు, కుటుంబ వివాదాలు, సివిల్ కేసులు తదితర సమస్యలతో బాధపడుతున్న వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. సూపరింటెండెంట్ రఘురామ్ మాట్లాడుతూ కేసుల్లో సాధ్యమైనంత వరకు రాజీ మార్గాన్ని అనుసరించి వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. సోదరభావంతో, వివాదాలకు దూరంగా జీవించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. న్యాయ సహాయం, సలహాల కోసం నల్సా టోల్‌ఫ్రీ నంబర్ 15100ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది అంబాల దేవేందర్, వెంకటేష్, రాజ్‌కుమార్, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవితం మన లక్ష్యం కావాలి



**మిర్యాలగూడ ఆగస్టు 17 (నినాదం ):** మనిషి శరీరానికి, మెదడుకు హాని కలిగించి, వాటిపై ఆధారపడేలా చేసే మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితం జీవించడం మనందరి లక్ష్యం కావాలని మిర్యాలగూడ లోని కె. ఎన్. ఎమ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం నషా ముక్త్ అభియాన్ లో భాగంగా కళాశాలలోని ఎన్. ఎస్. ఎస్. విభాగం మరియు పట్టణంలోని బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు సేవించడం వల్ల ఎదురయ్యే ప్రమాదాల పై యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ గంజాయి, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం మొదట సరదాగా లేదా స్నేహితుల ఒత్తిడితో ప్రారంభమైనప్పటికీ, క్రమంగా అది వ్యసనంగా మారి వ్యక్తి జీవితాన్ని నాశనం చేస్తుందని, ఆరోగ్యం దెబ్బతినడం, విద్యలో వెనుకబడటం, కుటుంబ సంబంధాలు చెడిపోవడం, ఆర్థిక సమస్యలు తద్వారా నేరాలకు దారితీయడం వంటి అనేక ప్రతికూల పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, వారి శక్తి, ప్రతిభ, ఆలోచనా సామర్థ్యం దేశాభివృద్ధికి వినియోగించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు, యోగా, పఠనం, సృజనాత్మక కార్యక్రమాలు, మంచి స్నేహితుల సహవాసం ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులచే మత్తుపదార్థాలను ఉపయోగించబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్. నిర్వాహకులు ఎస్. శ్రీనివాసరావు, ఆర్. స్వప్న బ్రహ్మకుమారి సంస్థ నిర్వాహకులు స్పందన, వెంకటేశ్వర్లు, భవాని, మాధవి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా
# మేకల పల్లవి రవీందర్ రెడ్డి ఎన్నిక



**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ ).. నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా నల్లగొండ మండలం అన్నెపర్తి గ్రామ సర్పంచ్ మేకల పల్లవి అరవింద్ రెడ్డి సోమవారంఎంపికయ్యారు. ఈ సందర్భంగా మేకల పల్లవి అరవింద్ రెడ్డి మాట్లాడుతూఎప్పటికప్పుడు సర్పంచుల సమస్యలు... ప్రభుత్వానికి తెలియజేస్తూ వాటిని పరిస్థితి పరిష్కరించుకునే విధంగా కృషి చేయాలని వారిని అభినందిస్తూ కోరారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి నియోజకవర్గంలోని పలువురు సర్పంచులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌ను వెంటనే పునరుద్ధరించాలి!

- రామగుండంలో బీఆర్ఎస్ భారీ నిరసన.. రాజీవ్ రహదారిపై రాస్తారోకో
- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరిస్తోంది మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- పథకాలను పునరుద్ధరించకపోతే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతాం
- బీఆర్ఎస్ నేతలు కౌశిక హరి, వ్యాల హరీష్ రెడ్డి



**రామగుండం, ఆగస్టు 17 (నినాదం):** పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రామగుండంలో భారీ ఆందోళన చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ రాజీవ్ రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. అనంతరం రామగుండం ఎంఆర్ఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి, వ్యాళ్ల హరీష్ రెడ్డితో కలిసి కోరుకంటి చందర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తోందని ఆరోపించారు.

**కేసీఆర్ హయాంలో పేదింటి ఆడబిడ్డలకు భరోసా**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద కుటుంబాల ఆడపిల్లల వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేశారని నేతలు గుర్తుచేశారు. ఈ పథకాల ద్వారా వేలాది పేద కుటుంబాలకు ఆర్థికంగా ఊరట లభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుభీమాతో పాటు పలు సంక్షేమ పథకాలకు నిధులు తగ్గించిందని, ఇప్పుడు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

**పథకాలు పునరుద్ధరించకపోతే ఉద్యమం ఉధృతం**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడు తున్న నిరసనల్లో భాగంగానే రామగుం డంలో ఈ ఆందోళన నిర్వహించినట్లు నేతలు తెలిపారు. పేదల ప్రయోజనాలకు సంబంధించిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి పథకాలను పునరుద్ధరించకపోతే ప్రజల తరఫున మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు.

**భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు**

ఈ ఆందోళనలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, కార్పొరేటర్లు తోకల రమేష్, మ హేష్, కర్క పద్మజ, నిమ్మరాజుల రవి, మాజీ జడ్పీటీసీ అముల నారాయణ, నారాయణదాసు మారుతి, మందల కిషన్ రెడ్డి, మెతుకు దేవరాజ్, బొడ్డుపెల్లి శ్రీనివాస్, ఈదునూరి పర్వతాలు, ఈదునూరి శ్రీకాంత్, తస్లీమా బాను, అయిత శివకుమార్, వకుల, సత్యవతి, సాజిదా, కళావతి, కిరణ్ జి, రామరాజుతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబా రక్ పథకాలను వెంటనే పునరుద్ధరించాలన్నారు.

## కమాన్ పూర్‌లో "ప్రజావాణి"..!



**కమాన్ పూర్, ఆగస్టు 17 (నినాదం):**
ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం "మండల ప్రజా పరిషత్" కార్యాలయాల్లో సోమవారం నుండి "ప్రజావాణి" కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ "ప్రజావాణి" కార్యక్రమాన్ని ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు "ప్రజావాణి" కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విధితమే. ఇందులో భాగంగా "కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్" కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో మండలంలోని వివిధ గ్రామాల్లో నుండి వచ్చిన ప్రజల నుండి అధికారులు విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇన్చార్జి ఎంపీడీవో సౌమ్య, తహసిల్దార్ ముస్త్యాల వాసంతి,ఎం ఈ ఓ ఇల్లందుల విజయ్ కుమార్, వైద్యాధికారిని సల్మా బేగం,వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ఎన్ పి డి సి ఎల్ ఏ ఈ తూర్పాటి స్వామి, పశువైద్యాధికారి మురళీకృష్ణ, హౌసింగ్ ఏఈ రేఖ, ఆల్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ ప్రణవ్, బీసీ సంక్షేమ శాఖ మమత, గ్రిడ్ ఏఈ నిత్య,ఏ పీ ఓ లావణ్య, ఏపీఎం పద్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కళ,పాల్గొన్నారు.

## జూలపల్లి సమస్యలకు ఇకనైనా మోక్షం కలిగేనా

### -ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలి: ప్రజావాణిలో వినతి పత్రం

### -బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్‌కుమార్



**సుల్తానాబాద్, ఆగస్టు 17 (నినాదం):**
పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలోని ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షు డు అమరగాని ప్రదీప్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రజావాణి తొలిరోజు సందర్భంగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం స మర్పించారు. పోలీస్‌స్టేషన్ చౌరస్తా నుంచి మెయి న్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంతో పాటు అంబే ద్కర్ చౌరస్తా అభివృద్ధి, వాగుపై బ్రిడ్జి నిర్మాణం, ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్‌కు నిధులు మంజూరు చేయాలని కోరారు. 12 ఏళ్లుగా గుంత లమయమైన రోడ్డుతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. బ్రిడ్జికి శంకుస్థాపన చేసి ఏడాది గడిచినా పనులు ప్రారంభించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, అధికారులు చిత్తశుద్ధితో స్పందించాలని డిమాండ్ చేశారు. కా ర్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్‌తో పాటు మల్లెత్తుల అంజియాదవ్, పొ న్నం వెంకటేష్, సింగిరెడ్డి మహిపాల్‌రెడ్డి, బోడిగే లక్ష్మణ్, కంచి శ్రీనివాస్, గుంటి అశోక్, ముక్కెర వెంకటేష్, కత్తెర్ల రాజేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి భరోసా.. కళ్యాణ లక్ష్మి కొనసాగించాల్సిందే : బీఆర్ఎస్ ధర్నా



**మంచిర్యాల, ఆగస్టు 17 (నినాదం):**
ఆడపిల్ల పెళ్లి అనేది ప్రతి పేద కుటుంబానికీ ఒక పెద్ద బాధ్యత. పెళ్లి ఖర్చులు ఎలా భరించాలనే ఆందోళనలో ఉన్న కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొంతమేరకు ఆర్థిక ఊరటనిచ్చాయి. అలాంటి పథకాలను నిలిపివేయవద్దంటూ బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన బాట పట్టాయి. పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆదేశాలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్ నాయకత్వం వహించారు. మంచిర్యాల కార్పొరేషన్‌కు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, టీ బీ జీ కె ఎస్ నాయకులు, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజిత్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను పక్కదారి పట్టించే రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అమలైన కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను కొనసాగించకపోతే ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని విజిత్‌కుమార్ హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు ధర్నాను ముగించారు. ధర్నాలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17(నినాదం) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆసుపత్రుల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాల ని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యుడు గొడం నగేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం నిర్వహించిన జిల్లా



ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ కె. హరిత, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కమిటీ సభ్యులు, వివిధ విభాగాల వైద్యులతో కలిసి ఎంపీ హాజరై ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ నాగేష్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించి, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం కలిగించాలని అన్నారు. అన్ని విభాగాల్లో వైద్యులు, సిబ్బంది పూర్తిస్థాయిలో ఉండేలా నిబంధనల ప్రకారం ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు..!

- బాధితులకు సత్వర న్యాయం అందించాలి
- సీపీ అంబర్ కిషోర్ ఝా కీలక ఆదేశాలు



**గోదావరిఖని, ఆగస్టు 17 (నినాదం):**
ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో స్వీకరించి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి పలువురు బాధితులు హాజరై తమ సమస్యలు, ఫిర్యాదులను సీపీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక దృష్టిప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సీపీ స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలపై నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ నిర్వహించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలే లక్ష్యం ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావాలని సీపీ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు త్వరిత, పారదర్శక, బాధ్యతాయుతమైన పోలీస్ సేవలు అందించడమే రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, అందిన ప్రతి ఫిర్యాదుపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని సీపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

- పుట్టల వద్ద మహిళల ప్రత్యేక పూజలు..
- పాలాభిషేకాలతో నాగదేవతకు మొక్కులు



**కమాన్‌పూర్, ఆగస్టు 17 (నినాదం):**
శ్రావణ శుక్ల పంచమిని పురస్కరించుకుని కమాన్‌పూర్ మండలంలో నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పుట్టల వద్దకు చేరుకుని నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని గుండారం, జూలపల్లి, పేరాపల్లి, రొంపికుంట, నాగారం, పెంచికలపేట తదితర గ్రామాల్లో పుట్టలకు పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి, పాలతో అభిషేకం చేశారు. నాగదేవతను పూజిస్తే కుటుంబానికి శుభం కలుగుతుందని విశ్వసిస్తూ మహిళలు భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు. సంతాన ప్రాప్తి, సర్పదోషం, రాహు--కేతు దోషాల నివారణతో పాటు కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ ఆదివార స్వామి ఆలయం వద్ద ఉన్న నాగసర్పం వద్ద కూడా పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. పాలు, పసుపు, కుంకుమ, పూలతో నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజించి తమ మొక్కులు తీర్చుకున్నారు. నాగుల పంచమి సందర్భంగా మండలవ్యాప్తంగా ఆలయాలు, పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించింది.

## విద్యతో పాటు నైపుణ్యాలపై దృష్టి పెట్టాలి





- పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష
- బాలికల డిగ్రీ కళాశాలను పరిశీలించిన కలెక్టర్

**సుల్తానాబాద్, ఆగస్టు 17 (నినాదం):**
విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా క లెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సోమవారం సు ల్తానాబాద్ మండలకేంద్రంలోని ఎం. జె. పి. టి. బి. సి. డబ్ల్యూ. ఆర్. ఐ. ఈ. ఎస్ బాలికల డిగ్రీ కళాశాల ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చాం బర్ ఆఫ్ డ్రీమ్స్‌ను ప్రారంభించి, డార్మిటరీ, వంట గది, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థు లతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, కెరీర్ అవకాశాలను తెలుసుకు న్నారు. విద్యార్థులకు వారి ఆసక్తి, సామర్థ్యాలకు అనుగు ణంగా కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్య, వివిధ కోర్సులు, ఉద్యోగ అవకాశాలపై అవగా హన కల్పించాలని సూచించారు. అకడమిక్స్‌తోపాటుసాఫ్ట్ స్కిల్స్, క మ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాల ని కలెక్టర్ తెలిపారు. ఌూఖ, ఎ-ఎబఎ ద్వారా అం దిస్తున్న శిక్షణా కార్యక్రమాలను విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల లో మౌలిక వసతులు, విద్యా సదుపాయాల మెరుగుదలకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించా లని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఓ మణిదీప్తి, కళాశాల ప్రిన్సిపాల్ వ-నజ, అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విధి నిర్వహణకు ప్రశంస..

### -పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం





**సుల్తానాబాద్, ఆగస్టు 17 (నినాదం):**
సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామపంచాయ తీ కార్యదర్శి వరికుప్పల సాగర్ విధి నిర్వహణలో అందించిన సేవలకు గుర్తింపుగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ కో య శ్రీహర్ష చేతుల మీదుగా ప్రశంస పత్రం అందు కున్నారు. ఈ సందర్భంగాసోమవారం సుద్దాల గ్రామపంచాయతీ కార్యాలయంలో పెద్దపల్లి నియో జకవర్గ జాగృతి ఇంచార్జ్ బొంకూరి ఐలయ్య సాగ ర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావం తో పనిచేసి ప్రభుత్వ ప్రశంసలు అందుకోవడం అ భినందనీయమని ఆయన పేర్కొన్నారు.

## నీట్ లాంగ్‌టర్మ్ శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**నిర్మల్ ప్రతినిధి, సోన్: ఆగస్టు 17 ( నినాదం):**
సోన్ మండలంలోని లెఫ్ట్ పోచంపాడు లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 2026- 27 విద్యా సంవత్సరానికి గాను నడపబడుతున్న నీట్ లాంగ్ టర్మ్ శిక్షణ కొరకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్మల్ జిల్లా సమన్వయకర్త ఆర్. ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని చిలుకూరు సీఓఈ నందు బాలురకు, మహేంద్ర హిల్స్ ఫౌండేషన్ సీఓఈ నందు బాలికలకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని తెలి పారు. దరఖాస్తు చేసుకొనుటకు అభ్యర్థులు ఏదైనా కళాశాలలో 2025-26లో ఇంటర్మీడియేట్ బైపీసీ చదివి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు tgwreis. telangana.gov.in అను వెబ్సైట్ను సందర్శిస్తే నోటిఫికేషన్ పూర్తి వివరాలు, దరఖాస్తు పారంను పొందవచ్చని తెలిపారు.

## ప్రతి ఉద్యోగి మీ ప్రమాణం యాప్‌లో నమోదు కావాలి

### -కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం):**
జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి మీ ప్రమాణం ముఖ గుర్తింపు హాజరు యాప్ లో నమోదు కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన మీ ప్రమాణం యాప్ నమోదు, జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ప్రతి స్థాయి రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మీ ప్రమాణం యాప్ ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు నమోదు కాని శాఖలు వెంటనే నమోదు చేసుకోవాలని ఆదేశించారు. మీ ప్రమాణం హాజరు నమోదులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాఖాధిపతులు తప్పనిసరిగా ఎప్పటికప్పుడు సిబ్బంది హాజరు వివరాలు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. అలాగే జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పన కోరకు, సంబంధిత శాఖల అధికారులు నిర్దేశిత సమాచారం అందించాలని ఆదేశించారు. శాఖల వారిగా అందించే ప్రతి సమాచారం పక్కాగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రూ.24.18 కోట్ల ధాన్యం దారి మళ్లింపు

- ఇద్దరు అరెస్ట్
- 5,020 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బకాయి
- మిల్లు మేనేజింగ్ పార్ట్నర్, పార్ట్నర్ పై కేసు
- పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి



**సుల్తానాబాద్, ఆగస్టు 17 (నినాదం):** ప్రభుత్వ ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం తీసు కుని సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందిం చకుండా దారి మళ్లించిన వ్యవహారం లో ఇద్దరిని సుల్తానాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. డీసీపీ రామ్‌రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. కేఎంఎస్ 2023-24లో సుగ్లాంపల్లి లక్ష్మీ ఇండస్ట్రీస్‌కు 10, 015.636 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం అప్ప గించగా, 6,662.880 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందించాల్సి ఉంది. అయి తే కేవలం 1,57 7.289 మెట్రిక్ టన్నుల బియ్యమే అందించి, 5,020.719 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ను బకాయిగా ఉంచారు. దీంతో డిఫాల్ట్ ధాన్యం విలువను అధికారులు రూ. 24.18 కోట్లుగా గు ర్తించారు.
ఈ నెల 6న సివిల్ సప్లైస్ అధికారులు మిల్లును తనిఖీ చేయగా, ప్రభుత్వానికి అప్పగించి న ధాన్యానికి సంబంధించిన నిల్వలు భౌతికంగా అందు బాటులో లేకపోవడంతో దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించారు. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ పెద్దపల్లి జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు, మిల్లు మేనేజింగ్ పార్ట నర్ రేణికుంట మధు, పార్టనర్ రేణికుంట రవీం దర్‌రెడ్డిని సోమవారం ఉదయం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులపై బీఎన్ఎస్ 316(2), 316 (5), 318(3), 3(5) సెక్షన్లతో పాటు అత్యవసర సరుకుల చట్టం-1955లోని సెక్షన్ 7, తెలంగాణ రైస్ కస్టమ్ మిల్లింగ్ ఆర్డర్-2015లోని సెక్షన్ 7 కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తు న్నట్లు డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ పొన్నమనేని రం జిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్ తదితరులు పా ల్గొన్నారు. కేసును ఛేదించడంలో సమర్థంగా వ్య వహరించిన సీఐ, ఎస్సైలను డీసీపీ రామ్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## నినాదం కథనంతో కదిలిన

# అంగన్వాడి దరఖాస్తు బాధితులు

### గ్రీవెన్స్ డే లో అంగన్వాడి దరఖాస్తుదారుల ఫిర్యాదు...కావాలని నన్ను అనర్హులుగా ప్రకటించారు

### స్థానికంగా న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తా : బాధితురాలు స్వాతి

**ఇల్లందు,ఆగస్టు 17, (నినాదం):** అంగన్వాడి పోస్ట్ లకు దరఖాస్తు చేసుకుంటే కావాలని నా దరఖాస్తును తిరస్కరించారంటూ బాధితురాలు కదారి స్వాతి సోమవారం ఎంపీడీవో సమావేశం మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ జైలు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్వాతి వారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తూ తనకు జరిగిన అన్యాయాన్ని వారికి వివరించారు. అనంతరం బాధితురాలు స్వాతి విలేకరులతో మాట్లాడుతూ, పట్టణంలోని సబ్జల్ బస్తీ నివాసి నైన తాను, మా ప్రాంత పరిధిలో ఖాళీగా ఉన్న సబ్ జైలు బస్తీ అంగన్వాడి కేంద్రంలోని టీచర్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం తాను అన్ని ధ్రువీకరణ పత్రాలు సమర్పించానని తెలిపారు. అయితే తాను సమర్పించిన లోకల్ ఏరియా సర్టిఫికెట్లు భర్తకు బదులు తండ్రి పేరు ముద్రించబడి ఉందని దీన్ని పరిశీలించిన ఐసిడిఎస్ అధికారులు మరో ధ్రువీకరణ పత్రాన్ని భర్త పేరిట తీసుకొని రావాలని సూచించారు అన్నారు. ఈ మేరకు తాను మరో లోకల్ ఏరియా సర్టిఫికెట్ను భర్త పేరు వచ్చే విధంగా దరఖాస్తు చేసుకొని సమర్పించానన్నారు. అయినప్పటికీ సకాలంలో మీరు కావలసిన పత్రాలు ఇవ్వలేదని తిరస్కరించారని వాపోయారు. ఇదే క్రమంలో తాను దరఖాస్తు చేసుకున్న సబ్ జైల్ బస్తి అంగన్వాడి కేంద్రం పరిధిలో ఎస్సీ కేటగిరి –2 సామాజిక వర్గానికి రిజర్వేషన్ కేటాయించగా ఆ నిబంధనలను స్థానిక ఐసిడిఎస్ అధికారులు పక్కనపెట్టి ఎస్సీ కేటగిరి –3 వర్గానికి చెందిన అభ్యర్థిని ప్రాథమిక ఎంపిక లిస్టులో



ఉంచారని తెలిపారు. ఇది ఏ నిబంధన ప్రకారం చేశారు తెలపాలని స్థానిక సిడిపిఓ ను కలిసి ఫిర్యాదు చేసేందుకు కార్యాలయానికి వెళ్ళగా అక్కడ సిడిపిఓ లేకపోవడంతో తన సమస్యను కార్యాలయంలో ఉన్న సిబ్బందికి వివరిస్తూ అక్కడ సైతం తనకు జరిగిన అన్యాయం తో పాటు అభ్యంతరాలకు సంబంధించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఏ నిబంధనల ప్రకారం ఎస్సీ క్యాటగిరి –2 అభ్యర్థులు లేకుంటే ఎస్సీ కేటగిరీ–3 అభ్యర్థిని ఏ విధంగా ఎంపిక చేస్తారు అందుకు సంబంధించిన నియమ నిబంధనల పత్రాన్ని ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. రిజర్వేషన్ ప్రకారం అనుకున్న అభ్యర్థి లేకపోతే మరో అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని జిల్లా అధికారులు మాకు తెలిపారని అందుకే అక్కడ ఎస్సి టు–2 క్యాటగిరి అభ్యర్థి లేనందున ఎస్సీ –3క్యాటగిరి అభ్యర్థి పేరు ఖరారు చేయాల్సి వచ్చిందని మీరు ఏదైనా ఉంటే జిల్లా కలెక్టర్ గాని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ గాని కలిసి ఫిర్యాదు చేసుకోవచ్చని స్థానిక ఐసిడిఎస్ సిబ్బంది మాకు సలహా ఇచ్చారని తెలిపారు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్ కేటాయించిన అభ్యర్థి లేకపోతే ఆ పోస్టును అలాగే ఖాళీగా ఉంచాలి తప్ప నిబంధనలకు విరుద్ధంగా మరో క్యాటగిరి అభ్యర్థికి ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. దీనితోపాటు నా వ్యక్తిగత సమస్య అయినా కుటుంబ తగాదాలను కారణంచూపుతున్నరన్నారూ. దరఖాస్తు చేసుకునేందుకు మొదటి ప్రామాణికత స్థానికురాలై ఉండాలని ఉంది. ఇది కాకుండా తన వ్యక్తిగత కుటుంబ తగాదాలను సాకుగా చూపుతూ దరఖాస్తులను తిరస్కరించటం ఏంటని ప్రశ్నించారు. స్థానిక నివాసి నైన నేను వివాహం చేసుకున్నప్పటికీ భర్తతో ఇక్కడే ఉంటున్నానని ప్రస్తుతం ఆయనతో వివాదం ఉన్నందున సమస్య కోర్టులో ఉందని తెలిపారు. తిరస్కరణకు సరైన కారణం చూపకుండా వ్యక్తిగత సమస్యలు నెత్తి చూపటం సరైంది కాదని వాపోయారు. ఈ సమస్యను స్థానిక అధికారులు పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయిలో కలెక్టర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ని కలిసి ఫిర్యాదు చేస్తామని అయినప్పటికీ న్యాయం జరగకపోతే కచ్చితంగా కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

**నినాదం కథనంతో ఫిర్యాదులతో కదిలిన దరఖాస్తుదారులు...**

అంగట్లో సరుకుల్లా అంగన్వాడి పోస్టులు అనే కథనాన్ని నినాదం పత్రికల్లో ప్రచురించింది. ఇప్పటికే పలు రకాల పొంతన లేని నిబంధనలతో తిరస్కరణకు గురైన అంగన్వాడి పోస్ట్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే తమకు న్యాయం చేయాలంటూ లిఖితపూర్వక ఫిర్యాదులను ఎంపీడీవో తాసిల్దారులకు అందజేశారు. ప్రజా ప్రతినిధుల భైరసారాలు పోస్టుకు నిర్ణయించిన ధరను సూచిస్తూ ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన వారికి మాత్రమే పోస్టుల దక్కాలని పారదర్శకంగా నియమకాలు చేపట్టాలని అధికారులకు కోరారు. పోస్టులు ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల చుట్టూ ప్రజాప్రతినిధులు ప్రలోభాలు పెడుతూ మాయమాటలు చెబుతున్నారని, కేంద్రాల్లో కావాలనే అభ్యర్థుల దరఖాస్తులను తిరస్కరణకు గురైన స్థానిక అధికారులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసింది అన్నారు. ఎవరి ప్రలోభాలకు బెదిరింపులకు గురి కాకుండా నిబంధనల మేరకు అర్హులైన వారిని ఎంపిక చేయాలని కోరారు. ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని జిల్లా కలెక్టర్ ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని అయినప్పటికీ న్యాయం జరగకపోతే కోర్టును ఆశ్రయిస్తామని బాధితులు వాపోయారు.




## ఎస్ఐఆర్‌లో బెంగాల్ బీహార్ ఆటలు

# తెలంగాణలో సాగవు

### సమన్వయంతో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు కాపాడాలి..

### బాధ్యత రహిత్యానికి చర్యలు తప్పవు

**ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ నటరాజన్ మీనాక్షి దిశా నిర్దేశం.. బస్వాపూర్, గంధమల్ల ప్రాజెక్టులను పూర్తి చేస్తాం: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి ఆగస్టు 17 నినాదం** రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ఎస్ ఐ ఆర్ సవరణలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదు చేయాలని, బీహార్ బెంగాల్ లో బిజెపి ఆటలు తెలంగాణలో సాగమని ఏఐసీసీ సభ్యురాలు తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక వివేరా కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా పిఎసి సమావేశం నిర్వహించి పార్టీ కార్యకర్తలకు నాయకులకు దశాదిశా నిర్దేశించారు. అనంతరం జరిగిన ఎస్ ఐ ఆర్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, జిల్లా ఇన్చార్జి మంత్రి అట్లూరి లక్ష్మణ్, ఉమ్మడి జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ డీసీసీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఉత్తమ్ పద్మా రెడ్డి, బాలు నాయక్, మందుల శ్యామేల్, వేముల వీరేశం, రాష్ట్ర కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంస్థలైన ఈ డి ఎన్నికల కమిషన్ దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ ఐ ఆర్ పేస్ టూ ఓటర్ల జాబితా ప్రత్యేక సాంద్రత సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్క ఓటర్ పేరు కూడా తొలగించకుండా కాంగ్రెస్ నాయకులు బూత్ స్థాయి ఏజెంట్లు క్రియాశీలకంగా పని చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు బి ఎల్ ఓ ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని బాధ్యతారహితం వహిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. భువనగిరి ఆలేరు నియోజకవర్గం ఎస్ ఐ ఆర్ లో ఫేస్ వన్ లో ముందంజలో ఉండడం 98% అర్హులుగా గుర్తించడం అభినందనీయం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ తరఫున సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు కష్టించి పనిచేసే నాయకులకు పదవులు వస్తాయని పదవులను త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు.జిల్లా ఇన్చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఇదే స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగునీటి రంగంలో బసవపురం ప్రాజెక్ట్ గంధమల్ల ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నిర్మాణానికి ఎంత నిధులు ఖర్చయినా పూర్తి చేస్తామని, వచ్చే ఎన్నికల వరకు ఎస్ ఎల్ బి సి పూర్తి చేసి రైతులను ఆదుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రులను రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్, అవేష్ చిస్తి, పిఎసిఎస్ చైర్మన్ అందెం సంజీవరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, మాజీ చైర్మన్ బర్రె జాంగిర్, మైనార్టీ రాష్ట్ర నాయకులు తహర్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజు, కౌన్సిలర్లు సర్పంచులు, చైర్మన్లు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి

**హైదరాబాద్ బ్యూరో, ఆగస్టు 16 (నినాదం) :** జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నింటినీ 2028 మార్చి నాటికి పూర్తి చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఈ పారిశ్రామిక స్మార్ట్ సిటీలో సుమారు రూ.15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని వెల్లడించారు. సోమవారం న్యూఢిల్లీ నుంచి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్ నిర్వహించిన నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్



డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (ఎన్ ఐ సి డి ఐ టీ ) వీడియో కాన్ఫరెన్స్‌లో శ్రీధర్‌బాబు సచివాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీలో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.జహీరాబాద్ స్మార్ట్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వానికి భూమి రూపంలో 51 శాతం వాటా ఉందని, అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తోందని చెప్పారు. ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ (es పి వి )కు అభివృద్ధి ప్రణాళికను అందించినట్లు వెల్లడించారు. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఈ పి సి ) విధానంలో చేపడుతున్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. నీటి సరఫరా పనుల టెండర్ ప్రక్రియ పూర్తయిందని, విద్యుత్ సరఫరా పనులను కూడా గడువులోగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.భవ్య (భారత్ అద్యోగిక్ వికాస్ యోజన ) పథకం కింద కేంద్రం ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణకు కేటాయించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌ను శ్రీధర్‌బాబు కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో (టీ జి ఐ ఐ ఐ సి) ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తున్న విశ్వనాథ్ అండ్ సన్స్



సూర్య హీరోగా నటించిన తాజా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' తెలంగాణ బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకెళ్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాకనూసొంతం చేసుకున్న ఈ సినిమా.. తొలి వీకెండ్‌లోనూ అదే జోరును కొనసాగించింది. ముఖ్యంగా నైజాం ఏరియాలో ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. వీకెండ్‌లో భాగంగా ఆదివారం మూడో రోజు నైజాం ప్రాంతంలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ.5.2 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. దీంతో తొలి మూడు రోజుల్లో నైజాంలో ఈ సినిమా మొత్తం రూ.14 కోట్ల గ్రాస్ మార్కును అందుకుంది. మొదటి మూడు రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు రావడం సినిమాపై ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. దేశవ్యాప్తంగా ఈ చిత్రానికి అత్యుత్తమంగా స్పందించిన ప్రాంతంగా నైజాం నిలిచినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. వీకెండ్‌లో భారీ వసూళ్లు సాధించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. సోమవారం నాటికి జీఎస్టీ మినహాయించి బ్రేక ఈవెన్ టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని సమాచారం. ఇదే జోరు వర్కింగ్ డేస్‌లోనూ కొనసాగితే నైజాం డిస్ట్రిబ్యూటర్లకు మంచి లాభాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథ, సూర్య నటన, వెంకీ అట్లూరి దర్శకత్వం సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తున్నాయి. విడుదలకు ముందు ఉన్న అంచనాలకు తగ్గట్టుగానే సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంటోంది.

## డిసి ఆద్యంతం అద్భుతంగా ఉంది

**మహేశ్ బాబు రివ్యూ**

లోకేశ్ కనగరాజ్, వామికా గబ్బి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'డీసీ' ఇటీవల విడుదలైన ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా స్టార్ హీరో మహేశ్ బాబు 'డీసీ' చిత్రానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స వేదికగా తన రివ్యూ ఇచ్చారు. చాలా వినూత్నమైన, అద్భుతమైన చిత్రం. చాలా బాగుంది. ప్రతి అంశం నచ్చింది. ఈ సినిమా కోసం వర్క్ చేసిన వారందరికీ అభినందనలని పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్‌ను దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ రీషేర్ చేస్తూ మహేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'మీ పోస్ట్ నిజంగా చాలా సంతోషాన్నిచ్చింది. మీరు డీసీని చూడటం, దీన్ని అభినందించడం చాలా ప్రత్యేకంగా అనిపిస్తోంది. మీ ప్రేమకు, కామెంట్స్‌కు ధన్యవాదాలు' అని రిప్లై ఇచ్చారు. దర్శకుడిగా తనదైన ముద్రవేసిన లోకేశ్ కనగరాజ్‌లో నటుడు కూడా ఉన్నారు. పలు చిత్రాల్లో ఆయన తళుక్కున మెరిశారు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రమే 'డీసీ'. ఇటీవల విడుదలై పాజిటివ్ టాకనే సొంతం చేసుకుంది.





## కన్నడ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్

విజయవంతమైన 'కేజీఎఫ్' సిరీస్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుంది నటి శ్రీనిధి శెట్టి. ఈ విజయపరంపరను కొనసాగిస్తూ 'హిట్ ది థర్డ్ కేస్', 'తెలుసు కదా' చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల్నీ విశేషంగా అలరించింది. ఇప్పుడీ జోష్‌లోనే ఆమె ఓ కన్నడ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కథానాయకుడు కిచ్చా సుదీప్ నటించిన 'విక్రాంత్ రోనా' ఫేమ్ దర్శకుడు అనూప్ భండారి దర్శకత్వం వహించనున్న ఓ చిత్రంలో శ్రీనిధి నటించనున్నట్లు సమాచారం. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ సినిమా కథ, జానర్, నటీనటుల వివరాలను చిత్రనిర్మాతలు త్వరలోనే వెల్లడించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శ్రీనిధి, వెంకటేశ్ కథానాయకుడిగా.. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47' చిత్రంలో నటిస్తుంది. మరి ఈ మధ్య కాలంలో వైవిధ్యమైన పాత్రలతో సినీప్రియుల్ని ఆకట్టుకున్న ఈ భామ రాబోయే ఈ కన్నడ సినిమాలో ఎలాంటి మ్యాజిక్ చేయనుందో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

NINADAM CINEMA

## రాముడి సుగుణాలు కనిపించాలంటే రావణుడి పాత్ర బలంగా ఉండాల్సిందే: యశ్

కన్నడ స్టార్ యశ్ ప్రస్తుతం 'టాక్సిక', 'రామాయణ' చిత్రాలతో వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'రామాయణ' గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రావణుడి పాత్రకి ఎందుకు ఓకే చెప్పారో వెల్లడించగా.. ఆ సమాధానం ఇప్పుడు హాట్‌టాపికగా మారింది.

రాముడి మంచితనాన్ని, సుగుణాలను చూపించాలంటే రావణుడి పాత్రలో బాగా నటించాలి. నేను విలన్ పాత్రలకు న్యాయం చేయగలను. మంచి పాత్రలు చేసినా నావంతు ప్రయత్నం తప్పకుండా చేస్తాను. 'రామాయణ' కోసం మేమంతా ఇగోని పక్కన పెట్టాం. బెస్ట్ టీమ్‌తో కలిసి పనిచేస్తున్నాం. రామాయణం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసే ఉంటుంది. నేను చిన్నప్పుడు మా తాత చెబితే ఒకలాగా ఊహించుకునే వాడిని. టీవీలో, సినిమాల్లో చూసిన తర్వాత ఆ ఊహ మారింది. అందరికీ తెలిసిన కథైనప్పటికీ దాన్ని కొత్తగా చూపించగలగాలి. అలా అని మతపరమైన భావాలను దెబ్బతీయకూడదు. ఇది చాలా కష్టమైన పని. నా స్నేహితుడు నమిత్ మల్హోత్రా ఈ సినిమా కోసం బాగా రిస్క్ తీసుకుంటున్నారు. ప్రేక్షకులు దీన్ని ఆదరిస్తారని నమ్ముతున్నానని యశ్ పేర్కొన్నారు. నితీశ్ తివారి దర్శకత్వంలో ముస్తాబైన ఈ బహుభాషా చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించగా.. సీత పాత్రను సాయిపల్లవి పోషించారు. యశ్ ఇందులో రావణుడి పాత్ర పోషిస్తూనే నమిత్ మల్హోత్రాతో కలిసి నిర్మించారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 'రామాయణ: పార్ట్ 1' ఈ దీపావళికి విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇటీవల ట్రైలర్‌ని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక, యశ్ మరో సినిమా 'టాక్సిక'.. ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ మూవీలో కియారా అద్వాణీ, నయనతార, రుక్మిణీ వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషించారు.



## చిరంజీవి పాత్రను ఎలివేట్ చేసేలా బాబీ సినిమా

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట శరవేగంగా షఉటింగ్ జరుపుకుంటోంది. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాకబేస్టర్ తర్వాత చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ మూవీకి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు మెగా అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షఉటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. భారీ యాక్షన్ షెడ్యూల్‌లో భాగంగా కీలకమైన పోరాట సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్,లక్ష్మణ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఫైటర్లతో ఈ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. సినిమాలో యాక్షన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉండటంతో ఈ సన్నివేశాలను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.





## గోగితా చిక్వాడ్జే దర్శకత్వంలో.. వారణాసి మేకింగ్ వీడియో

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్ కాస్ట్‌తో తెరకెక్కుతున్న ఈ గ్లోబల్ అడ్వెంచర్‌పై రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్‌పై ఓ ఇంట్రెస్టింగ్ విషయం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజమౌళితో పాటు మరో దర్శకుడు కూడా 'వారణాసి' ప్రాజెక్టలో భాగమయ్యారనే వార్త ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆయన ప్రధాన సినిమాకు దర్శకత్వం వహించడం లేదు. 'వారణాసి' ఎలా రూపుదిద్దుకుంటోంది రాజమౌళి టీమ్ ఎలాంటి కష్టపడుతోంది నటీనటులు ఎలాంటి వర్క్‌షాప్స్‌కు హాజరయ్యారు భారీ సెట్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ఎలా తెరకెక్కుతున్నాయి వంటి అంశాలను చూపించే ప్రత్యేక మేకింగ్ డాక్యుమెంటరీని రూపొందించే బాధ్యతను ఆయన తీసుకున్నట్లు తెలుస్తోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028
Published at 6-3-439, Kisannagar, Karimnagar-505001(TS) Editor: B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787